## ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి




తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం \ ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 19 జనవరి 2025 | పేజీలు-20


## ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం మాది



- సంక్షేమ పథకాలలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదు.
- పేదవారికి కళ్యాణ లక్ష్మి గొప్ప వరం
- అర్హులైన వారందరూ కళ్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలి
- చేగుంట-70 మందికి,నార్సింగ్-21
- మొత్తం 91 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మీ పథకం ద్వారా 91,10,556-00 రూపాయలు పంపిణీ
- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ, ధర్మాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ



**మెదక్ (ప్రజాజ్యోతి )**

ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ పేర్కొన్నారు.మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలం వడియారం గ్రామంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో - మిగతా2లో

## ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించండి

హెల్మెట్,సీట్ బెల్ట్ ఉపయోగించి డ్రైవింగ్ చేద్దాం

ప్రాణాలు కాపాడుకుందాం: ఎస్పీ యోగేష్ గౌతమ్



2

## భక్తుల కొంగు బంగారం కొండపోచమ్మ

**19వ తేదీ నుంచి కొండపోచమ్మ జాతర ప్రారంభం**

**ఉగాది వరకు వైభవంగా.. మూడునెలలపాటు భక్తుల కోలాహలం**

**కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా నమ్మకం**

**జగదేవపూర్: జనవరి18(ప్రజాజ్యోతి)**

మండల పరిధిలోని తీగుల్ నర్సాపూర్ గ్రామంలోని శ్రీ కొండ పోచమ్మ దేవాలయం జాతరకు ముస్తాబైంది. కొమురవెల్లి మల్లన్నకు కోటి దండా లు.. కొండపోచమ్మకు ముక్కోటి దండా లు.. కరుణించి కాపాడే తల్లి పోచమ్మ.. శతకోటి - మిగతా2లో



# ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం మాది

-మొదటిపేజీ తరువాయి

శనివారం నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, చేగుంట తాసిల్దార్ సంబంధిత ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని మంత్రివర్యులు ప్రారంభించారు. మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలానికి చేరుకున్న మంత్రివర్యులు కొండా సురేఖ కు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ రాహుల్ రాజ్ తదితరులు పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కళ్యాణ్ లక్ష్మీ షాది ముబారక్ పథకం పేదింటి ఆడపిల్లల పాలిట వరంగా భావించాలని,ఒక ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలను ప్రభుత్వాలు మారినప్పుడు ఆ పథకాలను కొనసాగిస్తుంది అంటే అది మంచి పథకం గా భావించాలని స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్మెంట్ , రైతు రుణమాఫీ, కార్యక్రమాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.

ఆ పథకాలు ప్రజలకు తప్పనిసరి అవసరమని గుర్తించి..తర్వాత వచ్చిన ప్రభుత్వం వాటిని కొనసాగించిందని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదవారికి ఎంతో ఉపయోగపడుతుందని. పెళ్లి బట్టలు కూడా కొనుక్కోలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు కళ్యాణ లక్ష్మి పథకం అర్హులను ఆదుకుందన్నారు. ఏ పథకమైన మొదలు పెట్టినప్పుడు కొంత సమస్య తలెత్తవచ్చునని, సమస్యలు పరిష్కరించుకొని ఆ పథకం క్రమేపి ఆచరణ దిశగా ముందుకు సాగుతుందన్నారు.

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కళ్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగిస్తూ చెక్కులను ఇస్తుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు పథకాలు 26 నుండి అమలు అవుతాయని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామ గ్రామాన అధికారులు తిరుగుతున్నారని రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ నాలుగు సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకొని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంది. అని వివరించారు. రైతు భరోసా సంవత్సరానికి 12 వేల రూపాయలు రెండు విడతలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

వ్యవసాయ యోగ్యమైన భూమి ఉన్న ప్రతి ఎకరాకి రైతు భరోసా అందిస్తామని చెప్పారు.సంక్షేమ పథకాలలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదని వివరించారు.

ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఒక నియోజకవర్గానికి 3500 ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు ఎస్సీ ఎస్టీలు ఉన్నచోట ఎక్కువగా ఇవ్వడానికి ప్రభుత్వ సిద్ధంగా ఉందని చెప్పారు. పేదవాళ్లలో కెల్లా పేదవాళ్లను గుర్తించి మొదట ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు రానివాళ్లు ఎమ్మార్వో కార్యాలయం కెళ్ళి మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.గ్రామ సభలు పెట్టి వాస్తవాలు తెలుసుకొని అర్హులైన లబ్ధిదారులను ఇప్పిస్తామన్నారు.

ఏ ఒక్క రూపాయి కూడా ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు అనేదే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు పోతున్నట్లు వివరించారు.రైతులకు రైతు భరోసా, చేనేతలకు పెన్షన్ ఇచ్చిన తరహాలోని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సత్ఫలితాలను ఇస్తుందన్నారు. గుంట భూమి లేకున్న ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 12,000 ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.కుటుంబాన్ని యూనిట్ గా తీసుకొని ఈ 12 వేల రూపాయలు అందజేస్తాం అన్నారు. రేషన్ కార్డులు ఇచ్చుకుంటూ ఇందిరమ్మ ఇండ్ల సెలెక్షన్ జరుగుతుందని తెలిపారు.చిన్న పొరపాటు జరగకుండా సంక్షేమ పథకాలు అమలయ్యేలా పగడ్బందీగా చర్యలు చేపట్టామన్నారు.

పార్టీలకతీతంగా ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్ధిదారుల జాబితా ఎంపిక చేయాలన్నారు.

ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్న సంక్షేమ పథకాలు అందించలానే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ

పేదవారికి కళ్యాణ లక్ష్మి గొప్ప వరం అన్నారు. గత ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టింది.ఇప్పటి ప్రభుత్వం కూడా దాని నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం మంత్రి చేగుంట మండలం గొల్లపల్లి గ్రామంలో2.16 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని మంత్రి దుబ్బాక శాసనసభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ట్రాన్స్కో ఏ. శంకర్, ఏ.డి.ఈ శృతి, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించండి



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 18 (ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ మీతో పాటు ఎదుటివారిని దృష్టిలో ఉంచుకొని డ్రైవింగ్ చేయాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. శనివారం 2025 జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశా నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు,క్యాబ్ డ్రైవర్లకు, వాహనదారులకు (రోడ్ సేఫ్టీ) రోడ్డు భద్రత నియమాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ముందుగా రోడ్డు భద్రతా నియమాలకు సంబంధించిన వాల్పోస్టర్ ను ఆర్డీవో రాంచందర్,డిటిఓ మేఘాగాంధీ,పోలీస్ అధికారులు ట్రాన్స్ పోర్ట్ అధికారులతో కలిసి వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడంతో దేశవ్యాప్తంగా సంవత్సరానికి 1.5 లక్షల మంది రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని 2024 సంవత్సరంలో నారాయణపేట జిల్లా వ్యాప్తంగా 104 మంది రోడ్డు ప్రమాదంలో చనిపోయారని ఈ సంవత్సరం 50 మందికి మించి రోడ్డు ప్రమాదంలో మృతి చెందకుండా పోలీస్ అధికారులకు టార్గెట్ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కడ ఎక్కువ స్థాయిలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయో వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు కూడా రోడ్డుపైకి వెళ్లేటప్పుడు రోడ్ సేఫ్టీ తో పాటు ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఇప్పుడున్న సమాజంలో ప్రతి ఇంట్లో ఒక టూ వీలర్ తప్పనిసరిగా ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరు కూడా హెల్మెట్ ధరించి బైక్ డ్రైవ్ చేయాలని, మరి ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలను నడపవద్దని ఆయన సూచించారు. వాహనాలపై పెండింగ్ చాలన్లు తప్పనిసరిగా అట్టి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. వాహనాలలో పరిమితికి మించి ప్యాసింజర్లను, చిన్నపిల్లలను ఎక్కించుకోరాదని తెలిపారు. రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయరాదని, త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడప రాదని, కార్ డ్రైవింగ్ చేసే సమయంలో సీటు బెల్టు తప్పనిసరిగా ఉపయోగించాలని, ముఖ్యంగా వాహనాలకు ఆర్సి, డ్రైవింగ్, లైసెన్స్ ఇన్సూరెన్స్ తగిన పత్రాలు కచ్చితంగా కలిగి ఉండాలని సూచించారు. నారాయణపేట జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారనే ధ్యేయంగా ప్రతి నెల జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో అన్ని శాఖల ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందని అందులో ప్రతి శాఖ నుండి రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు గురించి చర్చించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి అని రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను హాట్స్పాట్ బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి అక్కడ సైన్ బోర్డ్స్ ఏర్పాటు, రోడ్డు మరమ్మత్తులు, స్పీడ్ బ్రేకర్లు,డంబుల్స్ ట్రిప్స్, మలుపుల దగ్గర కంప చెట్ల తొలగింపు తదితర చర్యలు తీసుకుంటున్నామని అయినా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అంటే దానికి కారణం డ్రైవింగ్ చేసే సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం అని కావున ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రత నియమాలు పాటించి క్షేమంగా తమ గమ్యస్థానానికి చేరుకోవాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటించి ఈ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు డ్రైవర్లచేత రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం డి ఎం హెచ్ ఓ సౌభాగ్య లక్ష్మి ఆధ్వర్యంలో మెడికల్ డిపార్ట్మెంట్ వారు వాహన డ్రైవర్లకు కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్,సీఐలు చంద్రశేఖర్,శివశంకర్,రాజేందర్ రెడ్డి,దశ్రు నాయక్,డిటిఓ మేఘాగాంధీ, ఎస్ఐలు భాగ్యలక్ష్మి రెడ్డి,అశోక్ బాబు,ఎస్ఎం నవీద్,కృష్ణం రాజు, వెంకటేశ్వర్లు,కుర్మయ్య, రాముడు, రాజు,రాము, రమేష్, ట్రాన్స్పోర్ట్ అధికారులు ప్రవీణ్, ఆటో, క్యాబ్ డ్రైవర్లు,తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల కొంగు బంగారం కొండపోచమ్మ

-మొదటిపేజీ తరువాయి

దండాలు.. అంటూ భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. కొలిచిన వారికి కొంగు బంగారమై కోరిన కోరికలు తీర్చే కొండపోచమ్మకు భక్తులు పోటెత్తనున్నారు. లక్షలాది మంది భక్తుల నడుమ మూడునెలలపాటు అంగరంగ వైభవంగా కొండపోచమ్మ జాతర కొనసాగుతుంది. తెలంగాణ ప్రాంతంలోనే ప్రసిద్ధి గాంచిన శ్రీ కొండ పోచమ్మ దేవస్థానం సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండల పరిధిలోని తీగుల్ నర్సాపూర్ గ్రామానికి ఉత్తర దిశలో ఉంది. కొండపోచమ్మ నామంతో జగ తీవ్రసిద్ధి పొందిన జగన్మాతశీలాదేవి వేలాది మంది భక్తులకు ఆరాధ్య దైవమై నిత్య పూజలందుకుం టుంది. ఈ జాతర 19న ప్రారంభమై ఉగాది వరకు జరుగుతుంది. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలతో పాటు ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకోనున్నారు.

### ఆలయ చరిత్ర...

ఈ దేవస్థానం హైదరాబాద్-కరీంనగర్ రాజీవ్ రహదారి మధ్యన గల కొండకండ్ల గ్రామం నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఉంది. చేర్యాల మండల మదిలోని కొమురవెల్లి మల్లికార్జునస్వామి వారికి స్వయాన చెల్లెలని ప్రతీతి. కొన్ని వందల ఏళ్ల కిందట్ట కొండడపోచమ్మ కూడా కొమరవెల్లిలోనే ఉండేదని భక్తుల నమ్మకం. ఒక సందర్భంలో సోదరుడు మల్లన్న స్వామిపై అలిగి తీగుల్ నర్సా పూర్ లోని దట్టమైన అడవుల్లో స్థిరపడగా అన్న మల్లన్న వచ్చి ఇంటికి పోదామని కోరగా మొండికే సిందట. మల్లన్న ఏ వరం కావాలో కోరుకోమంటే కొమరవెల్లికి వచ్చే ప్రతి భక్తుడూ తన వద్దకు వచ్చి దర్శనం చేసుకునేలా వరమివ్వాలని కోరిందట. మల్లన్న వరం ఇవ్వడంతో ఇక్కడ వెలిసిందని పూర్వీకులు చెబుతుంటారు.

### అన్ని ఏర్పాట్లు పూర్తి..

ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకూండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని దేవాలయ కార్యనిర్వహణ అధికారి రవికుమార్' తెలిపారు. గజ్వేల్- ప్రజ్ఞాపూర్, జనగామ బస్సు డిపోల నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశార న్నారు, ఆది, సోమ, మంగళ వారాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అవకాశం ఉందన్నారు. ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు చేపడుతున్నట్లు జగదేవ్ పూర్ ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.

### బోనాలు వైభవంగా..

జాతరలో పాల్గొనే భక్తులు దేవాలయం ముందున్న చెరువులో పుణ్యస్నానాలాచరించి అమ్మవారిని ర్శించుకుంటారు. ఆనంతరం అమ్మవారికి బోనాన్ని సమర్పిస్తారు. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి వచ్చే భక్తులు తీసే లష్కర్ బోనాలు జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. గుడి వద్ద ఉన్న చెట్టుకు భక్తులు ముడుపులు కడుతుంటారు. కోరి కలు తీరగానే ముడుపులు అమ్మవారికి చెల్లిస్తారు.

## భక్తి శ్రద్ధలతో శనేశ్వర స్వామి అభిషేకాలు



నాగర్ కర్నూల్, జనవరి 18(ప్రజా జ్యోతి

బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో శనివారం శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైలాభిషేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు గర్వమఠం విశ్వనాథ శాస్త్రి ఒక ప్రకటన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనేశ్వర స్వామికి ప్రీతిక అయినా ఈ మాసంలో శనీశ్వర స్వామిని ఆరాధించినా విశేష ఫలితం ఉంటుందని అన్నారు.వివిధ జిల్లాల నుండి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అష్టోత్తర నామాలతో తిల తైలాభిషేక పూజలు చేశారని అన్నారు.ఆలయ ఆవరణలోని బ్రహ్మసూత్రం గల పరమశివుని దర్శనం చేయడం ఎంతో ఫలితమని అన్నారు.పూజాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,కమిటీ సభ్యులు రాజేష్, ప్రభాకర్, పుల్లయ్య,వీరశేఖర్, అర్చకులు గర్వ మఠం శాంతి కుమార్, ఉమామహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.ద

## వైద్య ఖర్చులకు సహాయం అందించిన కొండ విజయ్ కుమార్




శేరిలింగంపల్లి, జనవరి 18 (ప్రజాజ్యోతి):

అనారోగ్యం తో బాధపడుతున్న మహిళకు లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్ చేయూత నందించింది. చందానగర్ హుడా కాలనీ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆల్విన్ గూడ కు చెందిన ఉమాదేవి అనారోగ్యం తో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న క్లబ్ ఫౌండర్ అధ్యక్షుడు కొండ విజయ్, కో ఆర్డినేటర్ రమణ చేతుల మీదుగా బాధితురాలకు రూ 10 వేల రూపాయలను అందచేశారు. తమ క్లబ్ ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ హెూప్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ట్రెజరర్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బర్కా మల్లేష్ యాదవ్, సింగిదారి రాజశేఖర్, మారం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి





-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

-గుమ్మడిదల మండలం లో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ తనిఖీ చేసిన కలెక్టర్

సంగారెడ్డి , జనవరి 18 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం పరిశీలించారు. గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో సర్వే బృందం క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ సర్వే సిబ్బంది నీ ఆదేశించారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులను అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించడం జరుగు తుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట సంగారెడ్డి రెవిన్యూ డివిజన్ అధికారి. రవీందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఖిలేష్ రెడ్డి, తహసీల్దార్ గంగాభవాని, ఎంపీడీఓ. ఉమాదేవి, శ్రీనివాస్. కరుణాకర్ రావు. శ్రీనివాస్ రెడ్డి. మండల సర్వే అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ సమావేశాన్ని విజయవంతం చేయండి

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి
- నారాయణదాసు గుడాలో సిపిఐ జెండాను ఆవిష్కరించిన రామస్వామి

చేవెళ్ల జనవరి 18(ప్రజా జ్యోతి):

జనవరి 28న చేవెళ్ల నియోజకవర్గం జనరల్ బాడి మీటింగ్ ను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామస్వామి పిలుపునిచ్చారు. చేవెళ్ల మండలం కందవాడ అనుబంధ గ్రామం నారాయణదాసు గూడలో సిపిఐ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా గ్రామ కార్యదర్శి మల్లేష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామస్వామి పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ... సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిందని కార్మికుల పక్షాన కర్షకుల పక్షాన రైతుల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి వారి హక్కులను సాధించడంలో సిపిఐ పార్టీ గొప్ప పాత్ర ఉందని కొనియాడారు. సిపిఐ పార్టీ ఘన చరిత్రను గ్రామ గ్రామాన వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈనెల 28వ తేదీన చేవెళ్లలోని కెసిఆర్ ఫంక్షన్ హాల్ లో చేవెళ్ల నియోజకవర్గం జనరల్ బాడీ మీటింగ్ ఉంటుందని ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు కర్షకులు కార్మికులు ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మీటింగ్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రజాసంఘాల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఏఐటీయూసీ కార్యదర్శి గా హాసన్, రైతు సంఘం కార్యదర్శిగా బాలరాజు, మహిళా సంఘం కార్యదర్శిగా కళావతి అందాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో



ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, కందవాడ గ్రామ కార్యదర్శి బండ ఎలీషా, బీరప్ప శ్రీకాంత్, రామ్ చందర్, సర్పంలు బాలరాజు, లలిత, మీనాక్షి, సుగుణమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయాలి

**-కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి జర్నలిస్టు సంఘాల విజ్ఞప్తి**

**కుత్బుల్లాపూర్ జనవరి 18(ప్రజా జ్యోతి )**



మీడియా రంగంలో పనిచేసి పదవీ విరమణ పొందిన జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు జర్నలిస్టు సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఐఎఫ్ డబ్ల్యూజే)జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు ఎల్గోయి ప్రభాకర్ తదితరులు శనివారం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. మీడియా రంగంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పాత్రికేయులకు వృద్ధాప్యంలో ఎటువంటి సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి జర్నలిస్టుల కోసం పెన్షన్ స్కీం అమలు చేస్తామని గతంలో కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి స్వర్గీయ సుష్మాస్వరాజ్ హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. జర్నలిస్టులకు ఒకే విధమైన జాతీయ పెన్షన్ స్కీం అమలు చేయాలన్న డిమాండ్ దేశవ్యాప్తంగా జర్నలిస్టు సంఘాల నుంచి వస్తున్నదని అన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ పరిధిలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల రైల్వే పాస్ లు, ప్రత్యేక రక్షణ చట్టం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు వంటి పలు సమస్యలను వారు ప్రస్తావిస్తూ, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రిని కోరారు. అదే విధంగా హౌసింగ్ సొసైటీల ప్రభుత్వ స్థలాలు ఇవ్వొద్దని ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని వారు గుర్తుచేస్తూ, కోర్టు తీర్పు వల్ల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. జర్నలిస్టులను ఇతర ఉన్నత వర్గాలతో పోలుస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించి కోర్టు తీర్పు నిబంధన నుంచి జర్నలిస్టులకు మినహాయింపు లభించే విధంగా చర్యలు తీసుకుని జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. మంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ, జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలు చేసే అంశాన్ని కేంద్ర సమాచార ప్రసారాల మంత్రితో చర్చించి పెన్షన్ స్కీం అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా హౌసింగ్ సొసైటీలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అంశం న్యాయ శాఖ పరిధిలో ఉన్నందున, దీనిపై కేంద్ర న్యాయశాఖ మంత్రితో మాట్లాడతానని మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.

# డెకత్ లాన్ యాప్ భాదితులు సైబర్ క్రైమ్, పోలీసు వారికి ఫిర్యాదు చేయండి

**-ఆన్ లైన్ సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా మెలగండి**

**-రాపోతు అనిల్ గౌడ్ , యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి**

**కల్వకుర్తి, జనవరి 18 (ప్రజాజ్యోతి)**

సైబర్ మోసాల పట్ల ధైర్యంగా పోలీసులకి ఫిర్యాదు చేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్ తెలిపారు. ఇవాళ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఇటీవలి కాలంలో నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా డెకత్ లాన్ అనే మొబైల్ యాప్ లో పెట్టుబడి పెడితే రోజూ వారిగా అత్యధిక డబ్బులు వస్తాయనే ప్రచారంతో చాలామంది చదువుకున్న వారు , ఉద్యోగులు , సామాన్యులు లక్షలాది రూపాయలు పెట్టారని ,గత 5 రోజులుగా యాప్ పనిచేయకపోవడంతో చాలామంది మోసపోయామని గ్రహించి ఎటూ చెప్పుకోలేక , ఫిర్యాదు చేయలేక లోలోపల భాధపడుతున్నారని వారందరూ నిర్భయంగా సైబర్ క్రైమ్ ఫోన్ 1930 కి ఫోన్ చేయడం , సైబర్ క్రైమ్ అఫిషియల్ వెబ్ సైట్ లో లేదా స్థానిక పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేయాలని అనిల్ గౌడ్ తెలిపారు. ఎక్కువగా మధ్యతరగతి ప్రజలు రూపాయి , రూపాయి ఖర్చు చేయకుండా కూడబెట్టుకోని ఇలా ఎక్కువ డబ్బులు వస్తాయంటే ఆశపడి డబ్బు పెట్టాక మోసపోయామని గ్రహించి కనీసం ఎవ్వరికీ చెప్పుకోలేక , పరువుపోతుందేమో అని ఫిర్యాదు చేయలేకపోతున్నారని తెలిపారు.మళ్ళీ ఇదే యాప్ గ్రూప్ లలో మరొక యాప్ లో పెట్టండి ఈ సారి డబ్బులు వస్తాయని యాప్ లింక్ లు పెడుతున్నారని దయచేసి ఎవరూ నమ్మవద్దని తెలియజేసారు.



ఖచ్చితంగా మోసపోయిన ప్రతి ఒక్కరూ సైబర్ హెల్ప్ లైన్ 1930 కి కాల్ చేయడం లేదా సైబర్ క్రైమ్ అఫిషియల్ వెబ్ సైట్ లో లేదా స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం ద్వారా డబ్బు తిరిగి పొందే అవకాశంతో పాటు సైబర్ కేటుగాళ్ళు మరొక నేరం చేయకుండా ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇలాంటి సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఇలాంటి యాప్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలని అనిల్ గౌడ్ తెలిపారు.

# 21న 150 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన,డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవం



**-వైద్యులు అన్నివేళలలో ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలి: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 18 (ప్రజా జ్యోతి):**

ఈ నెల 21 మంగళవారం రోజున నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో 150 పడకల ఆసుపత్రి శంకుస్థాపన,డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహా విచ్చేయుచున్నందున మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి జిల్లా వైద్యులతో కలిసి 150 పడకల ఆసుపత్రి శంకుస్థాపన స్థలాన్ని పరిశీలించి మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ డయాలసిస్ సెంటర్ లేక ఈ మక్తల్ నియోజకవర్గ ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో



డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఈనెల 21న మక్తల్ పట్టణంలో నిర్మాణం చేపట్టబోయే 150 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేయుటకు విచ్చేయుచున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా చేతుల మీదుగా డయాలసిస్ డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అన్నివేళలలో ఉండి ప్రజలకు అందుబాటులో ఉన్న ఉండాలన్నారు. మరి ముఖ్యంగా ప్రమాదాలు జరిగిన సమయంలో ఆసుపత్రిలో డాక్టర్ తో పాటు ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలు ఎవరు కూడా వైద్యం చేసుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కోవద్దని కావలసిన తగు చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు,డిఎంహెచ్ఓ సౌభాగ్య లక్ష్మి, వైద్య శాఖ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ జాగృతి మహాసభకు తరలిరండి.

**- హిందూ, ధార్మిక సంఘాలన్నీ పాల్గొనాలి**

**- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత: రామకోటి రామరాజు**



**రాయపోల్ జనవరి 18 ప్రజాజ్యోతి**

సనాతన బోర్డే మా లక్ష్యం అని ఆదివారం నాడు గజ్వేల్ లో జరగనున్న సనాతన హిందూధర్మ జాగృతి సంస్థ చేబడుతున్న మహాసభను విజయవంతం చేయాలని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న, పెద్ద,యువతి, యువకులు తేడా లేకుండా హిందూ బంధు వులందరు కలిసి రావాలన్నారు. తనతో పాటు ముగ్గురిని తీసుకొచ్చి మన హైందవ ఐక్యతను చాటాలన్నారు. హిందూ సంఘాలన్నీ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సద్గురు మహాదేవ్ స్వామిజీ, జంగం సోమేశ్ పంతులు, రామేశ్వర స్వామి, శివకుమార్ స్వామి, రాజశేఖర్ పంతులు పాల్గొన్నారు.

# శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ అర్చక బృందం యాత్ర

**జహీరాబాద్, జనవరి 18( ప్రజా జ్యోతి న్యూస్ )**



నియోజకవర్గ ఝరాసంగం మండల కేంద్రం నుండి శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాల యము అర్చక బృందం మరియు మిత్ర బృందం వెస్ట్ బెంగాల్లోని గంగాసాగర్ కుంభమేళ మరియు అస్సాం లోని గౌహతి కామాఖ్య దేవి దేవాలయం మరియు ఉత్తరప్రదేశ్లోని ప్రయాగ్ రాజ్ కుంభమేళ పుణ్యస్నానాలు ఆచరించి దైవ దర్శనాలు లోక కళ్యాణం కొరకై సుమారుగా 10 రోజుల తీర్థ యాత్రలు ముగించుకొని తిరిగి బయలు దేరిన బృందం ప్రతి ఒక్క దేవస్థానంలో గ్రామ సుఖ సంతోషాల గురించి ప్రార్థించారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా నిరంజన్ షా ఉర్సు

**-మొక్కులు తీర్చుకునేందుకు పోటీ పడ్డ భక్తులు**

**-అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు గందోత్సవం**

**నాగర్ కర్నూల్,జనవరి 18 ప్రజా జ్యోతి**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని రంగాపూర్ లో కొలువు దీరిన "హజరత్ నిరంజన్ షా వలి" ఉర్సు ఉత్సవాల గందోత్సవం శనివారం తెల్లవారుజాము వరకు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. అమ్రాబాద్, నాగర్ కర్నూల్, మున్ననూర్, అచ్చంపేట్ తదితర ప్రాంతాల నుంచి గందోత్సవం బయలుదేరి తెల్లవారుజామున దర్గాకు చేరుకొని చాదర్లతోపాటు పూలను సమర్పించారు. ఈ సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని మహమ్మద్ పాషా ఖాద్రి నివాసం నుంచి గందోత్సవం రంగాపూర్ కు బయలుదేరింది. తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో గంధాన్ని సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు .షేక్ యాఖుబ్ బా వజీర్, మహమ్మద్ సాధిఖ్ పాషల ఆధ్వర్యంలో ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు.

## ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించిన కట్ట వెంకటేష్ గౌడ్




శేరిలింగంపల్లి, జనవరి 18 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గలోని పార్టీ కార్యాలయం లో మాదాపూర్ డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో గల ఎన్టీఆర్ విగ్రహానికి ఘనమైన నివాళులు అరపించిన చేవెళ్ల కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దృమైనా సంకల్పం తో పార్టీని స్థాపిచ్చి కుడు, గూడు, నీడ అనే నినాదంతో మొట్టమొదట వృద్ధాప్య పెన్షన్ 38 రూపాయలతో ప్రవేశపెట్టిన విషయం గుర్తు చేశారు అలాగే తిరుమల తిరుపతి దేవస్థానంలో రాయల కాలంలో ఉన్న నిత్యాన్నదాన పథకాన్ని మే 1985 సంవత్సరమున పునరుద్ధరించారు ఉమ్మడి రాష్ట్రంలో ఆశ్రమ గురుకుల పాఠశాలలు నెలకొల్పారని గుర్తు చేశారు ఆ నాడు ఎన్టీఆర్ పెట్టిన పథకాలు నేటికీ సజీవంగా ఉన్నాయంట్టే ఎంతో గొప్పవిషయం కానీ వాటి పేర్లు మర్చి ఇస్తున్నారు ఈ పథకాలను భారత ప్రభుత్వం అమలు చేయడం ఆనందకరమైన విషయం అని కొనియాడారు తదనంతరం చేవెళ్ల నియోజకవర్గం వికారాబాద్ నియోజకవర్గం లో నందమూరి తారక రామారావు కి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో విజయ్ కృష్ణ కోటేశ్వరరావు అట్లూరి చిట్టిబాబు ఏ శివ గౌడ్ శ్రీహరి యాదవ్ వై సాంబశివ గౌడ గౌతమ్ గుడిపాటి ఆనంద్ ధర్మయ్య శ్రవణ్ నాని వినోద్ చంద్రశేఖర్ ఎం ఆర్ కె చౌదరి నరేష్ లక్ష్మణ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను వేధిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

**– సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రాంరెడ్డి.**

నర్వ మండలం,జనవరి – 18 ( ప్రజా జ్యోతి )



రైతులకు నష్టపరిహారం ఇవ్వడానికి లంచం అడుగుతు ఇబ్బందులు పెడుతున్న అధికారుల పై తక్షణమే చర్యలు తీసుకొని రైతులకు న్యాయం జరిగే లా చూడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రాంరెడ్డి అన్నారు.నారాయణపేట జిల్లా నర్వ మండలం లంకాల గ్రామానికి చెందిన రైతులు అయ్యపోల్ల వెంకటేశ్వర్ రెడ్డి,చిన్న కిష్టయ్య, వీరన్న గౌడ్, నల్ల హనుమంతు లకు చెందిన 1 ఎకరం 36 గుంటలు సంగం బండ కాలువ భూసేకరణలో భాగంగా ప్రభుత్వం సేకరించింది.అట్టి భూమికి నష్టపరిహారం కింద రైతులకు సుమారు రూ.28 లక్షలలు రాక్వాల్సి ఉన్నది.వాటికి సంబంధించి డాక్యుమెంటేషన్ అంతా పూర్తయి చెక్ రెడీ అయ్యే దశలో ఉన్నది.కాని కలెక్టరేట్లో భూసేకరణ కార్యాలయంలో పని చేసే అధికారి రవిందర్ రెడ్డి వచ్చిన దాంట్లో తనకు రూ 8 లక్షలు ఇస్తే గాని చెక్ ఇవ్వనంటూ వేధింపులకు గురిచేస్తున్నాడని, తమకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారన్నారు. ఇంత జరుగుతున్న రైతులను పట్టించుకోకుండా వెదిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని రైతులకు రావాల్సిన పరిహారం డబ్బులను వెంటనే చెల్లించాలని, ఇట్టి విషయంపై కలెక్టర్ వెంటనే విచారణ జరిపించి బాద్యులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రాంరెడ్డి డిమాండ్ చేశారు.

## బ్యాంకులు అందిస్తున్న సేవల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**– మండల మహిళ సమాఖ్య సభ్యులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన**

**– మహిళ సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ**

వనపర్తి, జనవరి 18 (ప్రజా జ్యోతి):



గ్రామీణ ప్రజలందరూ బ్యాంకులు అందిస్తున్న సేవల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికార శాఖ కేంద్రం ఫైనాన్షియల్ లిట్రసి సుమ అన్నారు. శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఘణపూర్ మండలంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యత పై మహిళా సమాఖ్య సభ్యులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన మొదలగు పథకాల గురించి వివరించారు. సుకన్య సమృద్ధి యోజన పథకంలో భాగంగా 10 ఏళ్ల లోపు బాలికలకు పొదుపు ఖాతాలను తెరవాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి, ఆర్థిక మోసాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని పూర్తి ఆర్థిక అక్షరాస్యతను సాధించాలని కోరారు. సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్స్ బాలలకు 1098, సైబర్ క్రైమ్ సంబంధించి 1930, మహిళలకు గృహహింస 181, పోలీస్ 100, వయోవృద్ధులు 14567 టోల్ ఫ్రీ నెంబర్లు వాటి ఉపయోగాల గురించి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక కేంద్రం స్పెషలిటీ ఫైనాన్షియల్ లిట్రేసీ సుమ, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, ఏపిఎం రాంబాబు, సఖి కేంద్రం కేస్ వర్కర్ శ్రావణి, మిషన్ పరివర్తన కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సాయి లీల, వివోఏలు, ఈసీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కసిరెడ్డి జన్మదిన వేడుకలు

**-ఎమ్మెల్యే కసిరెడ్డి కి గజమాలతో ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు**

కల్వకుర్తి, జనవరి 18 ( ప్రజా జ్యోతి ) :



కల్వకుర్తి నియోజకవర్గంతో పాటు, పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాలమూర్ చౌరస్తాలో ఎమ్మెల్యేకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, అనంతరం కేక్ కట్ చేసి భారీ ర్యాలీతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్దకు చేరుకొని క్యాంప్ ఆఫీస్ వద్ద నిర్వహించిన హెల్త్ క్యాంప్, రక్తదాన శిబిరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ లో రైతులకు ఏర్పాటుచేసిన భోజన వసతిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో 60 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తన శ్రేయ శక్తుల కృషి చేస్తానని, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. అదేవిధంగా ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రైతులకు మంజూరైన ట్రాన్స్ఫార్మర్లను ఎమ్మెల్యే రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ ఉమా మనీలా సంజీవ్ కుమార్, కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు చిన్న రాంరెడ్డి, ఎజస్, గోరటి శ్రీనివాసులు, శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, మాజీ జెడ్పిటిసి బాలస్వామి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు రమాకాంత్ రెడ్డి, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, జూలూరి రమేష్ బాబు, కల్మిచర్ల రమేష్, గోవిందు కృష్ణయ్య,పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ఓయోరూమ్ లో గంజాయి కలకలం గంజాయి వ్యాపారం నిర్వహిస్తున్న ఇద్దరి వ్యక్తులు అరెస్ట్

శేరిలింగంపల్లి, జనవరి 18 (ప్రజాజ్యోతి):



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కొండాపూర్ లోనీ ఓయో రూమ్ లో గంజాయి అమ్ముతున్నట్లు పక్క సమాచారంతో ఎక్సైజ్ స్టేట్ టస్క్ ఫోర్స్ దాడులు నిర్వహించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారము... గంజాయి దుకాణం పెట్టిన ఇద్దరినీ ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. వారు కావలికి చెందిన రాజు (25) .మధ్యప్రదేశ్ కి చెందిన సంజన (18) గా గుర్తించిన పోలీస్ అధికారులు అయితే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వీరిద్దరూ గత కొంత కాలంగా అరకు ప్రాంతాలనుండి గంజాయిని తీసుకువచ్చి ఓయో రూమ్ లో ఉంటూ అమ్మకాలు చేస్తున్నారన్న పక్కా సమాచారం తో దాడి చేసినా అధికారులు వారి వద్ద నుండి 3.625 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని వారిపై ఎన్డీపీఎస్ నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్ స్టాన్స్ చట్టం కింద కేసు నమోదు చేశారు అయితే గత కొంత కాలంగా హైదరాబాద్ లో గంజాయి కేసులు పెరిగిపోతున్న నేపథ్యంలో ఈ వ్యాపారం వెనుక ఉన్న ముఠా సభ్యుల వివరాలు వేలికి తీసేందుకు దర్యాప్తు కొనసాగుతోందని గంజాయి సరపరా వంటి నేరాలను తీవ్రంగా నిరోధించేందుకు ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు సమర్దవంతంగా పని చేస్తున్నారని నగర పౌరులు నేరాలకు సంబంధించిన సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# హజ్ యాత్రలో నిష్టగా నియమాలు పాటించాలి






**-హజ్ యాత్ర ఎంతో పవిత్రమైనది**

**-మౌలానా మహమ్మద్ తస్లీం అన్సారి**

**నాగర్ కర్నూల్, జనవరి-18 (ప్రజా జ్యోతి)**

హజ్ యాత్రలో నిష్టగా నియమాలు పాటించి పవిత్రమైన ఇస్లాం చూపిన మార్గంలో నడుచుకుని అల్లా కృపకు పాత్రులు కావాలని మహబూబ్నగర్ జిల్లా కొరంపేట మదర్సా అధ్యక్షుడు మౌలానా తస్లీమ్ అన్సారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్ లో హజ్ సొసైటీ ఆధ్వర్యంలో హజ్ యాత్రికులకు మొదటి శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన హజ్ యాత్రలో పాటించాల్సిన పద్ధతులను కళ్ళకు కట్టినట్లు వివరించారు మానవ జన్మలో హజ్ యాత్ర పవిత్రమైనదని అల్లా కృపతో ఈ యాత్రకు సన్నద్ధమైన వారు కచ్చితంగా నియమ నిబంధనలు పాటిస్తూ ముందుకు సాగాలన్నారు. తెలియని ఎన్నో అంశాలను తెలుసుకొని హజ్ యాత్ర పూర్తి చేసుకోవాలని, హజ్ యాత్ర అవకాశం దొరకడం ఎంతో అదృష్టమని ఆ అదృష్టాన్ని ఇస్లాం చూపిన మార్గంలో పూర్తిచేస్తే అల్లా కృపకు పాత్రులు అవుతారని అన్నారు. జిల్లా సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీదా అహ్మద్ ఉమ్రాకు సంబంధించిన అంశాలను వివరించారు హజ్ యాత్రకు సంబంధించిన ఏ సమాచారమైన తమకు సంప్రదించాన్నారు. రెండవ సెషన్ లో హాఫిజ్ మహబూబ్ అలీ, మదీనాలో అవలంబించాల్సిన హజ్ పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో హజ్ సొసైటీ బాధ్యులు అబ్దుల్ హాఫ్, మహమ్మద్ ఇబ్రహీం, మొహమ్మద్ షంషేర్ ఖాన్, అబ్దుల్ శుకూర్, ఏజాజ్ అహ్మద్, శేఖ్ మౌలాపీరా, నూరుల్ హాక్, అలీం. షాకీర్ సిద్దిఖీ, అబ్దుల్లాఖాన్, హజ్, ఉమ్రా యాత్రికులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యం రెడ్డి మృతి తీరనిలోటు

**- ముత్యం రెడ్డి అంత్యక్రియలో పాల్గొన్న**

**- మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్**

**- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్**

**రాయపోల్ జనవరి 18 ప్రజా జ్యోతి :**

రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు గారి ముత్యంరెడ్డి శనివారం మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ హుటాహుటిన రాయపోల్ గ్రామం చేరుకొని ఆయన పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. మంచికి మారుపేరుగా గుర్తింపు తెచ్చుకున్న సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి మృతి బాధాక రమని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి నిస్వార్థం గా పనిచేస్తూ అందరి ఆదరభిమానాలు పొందిన ముత్యంరెడ్డి మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని ఆయన పేర్కొన్నారు. కాగా ముత్యం రెడ్డి మృతి పట్ల ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మామిడి మోహన్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గ్రామంలో అందరితో మంచిగా ఉంటూ కలగోలుపుగా ఉన్న ముత్యం రెడ్డి మృతి తీరని లోటని వారు పేర్కొన్నారు. పరామర్శించిన వారిలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బాగన్నవారి రవీందర్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పేట సుధాకర్. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తు గారి కిష్టారెడ్డి తో పాటు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అంత్యక్రియలో పాల్గొన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన వైకుంఠ ధామం స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.



# వెటర్నరీ డాక్టర్ గా పర్వీన్ ఫాతిమ

**కొడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 18**

మండల కేంద్రమైన కొడిపల్లి పశువుల డాక్టర్ గా ఫర్వీన్ ఫాతిమా శనివారం రోజున బాధ్యతలు స్వీకరించారు కొడిపల్లి లో పనిచేసిన డాక్టర్ రాజు బదిలీపై వెళ్లడంతో చేగుంట నుండి కొడిపల్లి పశువుల హాస్పిటల్ డాక్టర్ గా ఫర్వీన్ ఫాతిమా బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఫర్వీన్ మాట్లాడుతూ అందుబాటులో ఉండి పశువులకు చికిత్స చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు కార్యక్రమంలో సిబ్బంది చెన్నయ్య తదితరులు ఉన్నారు



## బాల వీర హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు,అన్నదానం



**కొడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 18**

మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని శ్రీ బాల వీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ పురోహితులు దేశాయిపేట మెట్టురాముల శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం ,చందన అలంకరణ ,హారతి ,తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తుల కు తీర్థప్రసాదం అందజేశారు . గ్రామం తో పాటు పరిసర గ్రామాల భజన భక్తులు ఆలయంలో భజనలు చేశారు. ఈ సందర్భంగా పురోహితులు మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అని అన్నదానం చేస్తే సకలం శుభం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అందరు సహకరించాలి

**- వికారాబాద్ ప్రజలను కోరిన శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్**



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 18(ప్రజాజ్యోతి):**

రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అందరూ సహకరించాలని తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ పట్టణంలోని గంగారం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు లో నూతనంగా నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్వాసితులతో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భం గా నిర్వాసితులతో మాట్లాడుతూ.. బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు ఎలాంటి నష్టం జరగకుండా పరిహారాన్ని అందించి న్యాయం చేకూరు స్తానన్నారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రజలకు ఉపయోగపడే రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరగాలని, లక్షలాది మంది ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాల కు అందరూ సహకరించాలని ఆయన కోరారు. నిర్వాసితులు చేస్తున్న త్యాగానికి వెల కట్టలేమని, మీ బాధను అర్థం చేసుకుని మీకు అన్ని విధాలుగా న్యాయం చేయాలనే ఉద్దేశ్యం తో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజల అభిప్రాయం మేరకే క్షేత్రస్థాయిలో పరిశీలించి స్థల సేకరణ చేపడతామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ద సుధాకర్ రెడ్డి, వికారాబాద్ ఆర్డీవో వాసుచంద్ర, తాహశీల్దార్ లక్ష్మీ నారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా కొనసాగుతున్న రేషన్ కార్డు సర్వే




మోమిన్ పేట్ జనవరి 18 (ప్రజా జ్యోతి)

దరఖాస్తు దారుల ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోవర్ధన్. మోమిన్ పేట్ మండలంలో శరవేగంగా కొనసాగుతున్న రేషన్ కార్డు సర్వే శనివారం నాడు ఆర్ఐ గోవర్ధన్ కేసారం గ్రామంలో దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి రేషన్ కార్డుకు సెలెక్ట్ అయిన వారి వివరాలను తెలుసుకుంటున్నారు దరఖాస్తుదారులకు సంబంధించిన కుటుంబ వివరాలను అడిగి తెలుసు కుని సర్వే నిర్వహిస్తున్నారు ఈ సర్వేలో భాగంగా ప్రతి ఒక్కరు అన్ని గ్రామాలలో సర్వేకు సహకరించాలని ఆయన కోరుతున్నారు. ప్రస్తుతం గ్రామాలలో దరఖాస్తు చేసుకున్న వారిలో మొదటి విడతలో భాగంగా కొంతమందికి మాత్రమే వచ్చాయని ఆయన తెలిపారు. మిగిలిన వారికి కూడా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం రేషన్ కార్డులు అందజేస్తుందని ఎవరు కూడా ఆందోళన చెందవద్దని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది రాఘవేందర్ ,మరియు పంచాయతీ సెక్రెటరీ రవి తదితరులు పాల్గొన్నారు.

## సాగు చెయ్యని భూములను గుర్తించాలి ఎంపీడీవో విజయలక్ష్మి



మోమిన్ పేట్ జనవరి 18 (ప్రజా జ్యోతి )

సాగు చెయ్యని భూములను అధికారు లు పూర్తిస్థాయిలో సర్వే చేసి గుర్తించాలని ఎంపీడీవో విజయలక్ష్మి సూచించారు శనివారం మోమిన్ పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామంలో వ్యవసాయ అధికారి శ్రీ భూపతి జయశంకర్ ఆధ్వర్యంలో సాగు చేయని భూములను సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాగుకు యోగ్యము కానీ భూములను రైతు భరోసా నుండి తొలగించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఉన్న భూములను అధికారులు గ్రూపులుగా ఏర్పడి ఏ ఏ సర్వే నెంబరు పనికిరాని భూములు ఉన్నాయో అధికారులను ఆదేశించారు. లేఅవుట్ ఉన్న భూములు నిర్మాణాలు గుర్తించే విధంగా చూడాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందే విధంగా చూడాలని అన్నారు రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా నిజమైన లబ్ధిదారులకు చేరే విధంగా చూడాలని కోరా రు ఈ కార్యక్రమంలో ఈవో ఆర్ డివో యాదగిరి వ్యవసాయ విస్తరణ అధికారి పెంటయ్య సర్వేయర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## తెలుగు జాతి కీర్తిని ప్రపంచం నలుమూల చాటిన తెలుగు వెలుగు తారక రామరావు

శేరిలింగంపల్లి, జనవరి 18 (ప్రజాజ్యోతి):

ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళీలు అర్పించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, టిడిపి పొలిటీ బ్యూరో సభ్యులు, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టిడి జనార్దన్, నర్సింహా రెడ్డి.నేడు టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మియపూర్ డివిజన్ పరిధిలోని మియపూర్ మెట్రో డిపో రోడ్డులోని త్రివేణి సర్కిల్ హుడా మయూరి నగర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలుగు భాషకు, తెలుగు వారికి ఓ గుర్తింపు తీసుకొచ్చిన మహానాయకుడు ఎన్టీఆర్ అని, నటుడిగా ప్రస్థానం మొదలుపెట్టి టాప్ హీరోగా తెలుగు సినీ పరిశ్రమను ఏలి అనంతరం ప్రజలకోసం రాజకీయాల్లోకి వచ్చి వారి సమస్యలు తెలుసుకొని సీఎంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించి ఎంతోమందికి దైవంలా నిలిచారు, ఆయన మరణించి కొన్ని సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికి ఆయన్ని తలుచుకుంటున్నామంటే ఆయన సాధించిన విజయాలు, చేసిన మంచి పనులు అలాంటివి అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కూన సత్యం గౌడ్, బలింగ్ యాదగిరి గౌడ్, ఉరిటి వెంకట్ రావు, మన్నెపల్లి సాంబశివరావు, కావూరి ప్రసాద్, నాగేశ్వరరావు, కనకమామిడి నరేందర్ గౌడ్, కొడాలి శ్రీధర్, రాజేష్, నల్లమల రమేష్, వేమూరి సాంబ శివరావు, యాలమంచి ఉదయ్, రవి కుమార్ గౌడ్, తలూరి రమేష్, ఎస్ఆరకె చౌదరి, కావూరి వినయ్, శశికాంత్, శివ, స్వరూప్, కావూరి మధు' సురేష్, ఆనంద రావు, రాము, వాసు, నర్సింహా రావు, వంశీ, ప్రభాకర్ రావు, భరత్, శివనంద్ రెడ్డి, సురేష్, వెంకటేష్, లక్ష్మీ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయేతర భూములను గుర్తించేందుకు ప్రత్యేక నిఘా

-అణువణువు సర్వే చేయాల్సిందే

-తాండూర్ తహసీల్దార్ తారసింగ్

తాండూర్ జనవరి 18 ప్రజా జ్యోతి :

ప్రభుత్వ ఆదేశాలే మేరకు సర్వే పనులు చేసేందుకు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తాండూరు తాహసిల్దార్ తారా సింగ్ పేర్కొన్నారు. శనివారం రోజు తాండూరు మండలంలోని బెల్కటూరు సమీపంలో గల పెట్రోల్ పంపు,పాలిష్ యూనిట్ల వద్ద ఎన్ని గుంటల భూమి వ్యవసాయ తర భూమిగా మార్చారు అనేది ఆరా తీశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ తాండూరు మండల పరిధిలో సర్వే కోసం ఏర్పాటుచేసిన ఐదు బృందాలు కూడ వారి వారి పరిధిలలో పారదర్శకంగా( తప్పిదాలకు అవకాశం లేకుండా) సర్వే నిర్వహిస్తు న్నారని చెప్పారు. ప్రభుత్వం ద్వారా వ్యవసాయ రైతులకు అందించే రైతు భరోసా డబ్బులు వ్యవసాయం చేస్తున్న భూములను గుర్తించి అసలైన



రైతులకు మాత్రమే రైతు భరోసా సహాయం అందిస్తామని చెప్పారు. వ్యవసాయ శాఖ తో పాటు రెవెన్యూ శాఖ అధికారుల బృందం వ్యవసా యేతర భూములను గుర్తించడం జరుగుతుందన్నారు. ఇట్టి సర్వే కార్యక్రమంలో తాండూర్ ఎంపీడీఓ విశ్వప్రసాద్, డిప్యూటీ తాహసిల్దార్ సందీప్, ఏఈఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి రూ.20 లక్షలు




- 150 గజాల ఇంటి స్థలం ఇందిరమ్మ ఇల్లు ఇంటికో ఉద్యోగం

- పోలేపల్లి రైతులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, జనవరి 18(ప్రజా జ్యోతి):

మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం అసైన్డ్ భూములకు సంబంధించి దుద్యాల మండలం పోలేపల్లి గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు నిర్వహించారు. ఫారమ్-సి నోటిఫికేషన్ 29 నవంబర్, 2024న 60 రోజుల పాటు 27-01-2025 వరకు సమ్మతి అవార్డు కోసం జారీ చేయబడిందన్నారు. పేర్కొన్న వ్యవధిలో భూసేకరణలో ఏవైనా అభ్యంతరాలు తదితర అంశాలపై సమావేశంలో కూలంకుశం గా చర్చించడం జరిగింది. శనివారం కలెక్టరేట్లో



నిర్వహించిన సమావేశంలో మొత్తం 34 మంది రైతులు హాజరయ్యారు. దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామంలో మొత్తం 73.39 ఎకరాల భూమి ఉందని దీనిపై రైతులతో చర్చ నిర్వహించి రైతుల సమ్మతాన్ని పొందినట్లు కలెక్టర్ తెలిపారు. సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఎకరానికి 20 లక్షలు, 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ , తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ట్రైనీ ఉమా హారతి , టిజిఐసి జోనల్ మేనేజర్ శైలజ, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమ సుల్తానా, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామ్ రెడ్డి , ఆర్ అండ్ బి ఇఇ శ్రీధర్ రెడ్డి, దుద్యాల తహసిల్దార్ కిషన్ పాల్గొన్నారు.

# మహిళలు 30 రోజుల్లో కార్ డ్రైవింగ్ నేర్చుకోవడం గర్వించదగ్గ విషయం




- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- రోడ్డు భద్రత ప్రమాణాలు పాటిస్తూ డ్రైవింగ్ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి
- శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ తో ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందే అవకాశం
- మహిళలు క్యాబ్ డ్రైవర్లు గా రాణించాలి

సంగారెడ్డి ,జనవరి 18, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-

మహిళలు 30 రోజుల్లో డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకొని పురుషులకు తామేమి తక్కువ కాదని నిరూపించారని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎస్బిఐ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన మహిళలకు 30 రోజుల పాటు కార్ డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్య క్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. సాధారణంగా డ్రైవింగ్ వృత్తిలో పురుషులే ఎక్కువగా ఉంటారని కానీ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు కూడా ఈ రంగంలో ఉపాధి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. మహిళలు కార్ డ్రైవింగ్ తో మహిళా ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా నుండి హైదరాబాదులోని హైటెక్ సిటీ ప్రాంతానికి చేరువలో ఉండడంతో ప్రతిరోజు ఎంతో మంది మహిళా ఉద్యోగులు హైదరాబాద్ కు రాకపోకలు సాగిస్తుంటారని ,అలాంటి వారికి మహిళా క్యాబ్ డ్రైవర్లు అందుబాటులోకి వస్తే ఎంతో ప్రయోజనం కలుగుతుంది అన్నారు. మహిళలు శిక్షణ పొందడంతో సరిపెట్టుకోకుండా లెర్నింగ్ లైసెన్స్ తో పాటు,శాశ్వత లైసెన్స్ కూడా తీసు కొవలనిసూచించారు .ఇంకా శిక్షణ నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలన్నారు. మహిళలు శాశ్వత లైసెన్స్ పొందితే ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాల ద్వారా ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందన్నారు. డ్రైవింగ్ వృత్తిలో నైపుణ్యం సాధించుకొని శాశ్వత లైసెన్సు పొంది ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడంతో పాటు సేఫ్టీ డ్రైవింగ్ చేస్తూ తమ కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు మహిళలకు కృషి చేయాలని పేర్కొన్నారు . ఈ సందర్భంగా 30 రోజులు శిక్షణ ముగించుకున్న 33 మంది మహిళలకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. శిక్షణలో మహిళలు పొందిన డ్రైవింగ్ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతి పాత డిఆర్డిఏ కార్యాలయం నుండి తన క్యాంపు కార్యాలయం వరకు స్వయం ఉపాధి పథకం కింద శిక్షణ పొందిన మహిళ డ్రైవర్ కారు నడుపుతుండగా అందులో కూర్చొని క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. డి ఆర్ డి ఏ, ఎస్బిఐ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా జిల్లాలోని మహిళలకు మగ్గం వర్క్ పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు వారికి స్వయం ఉపాధి పథకాల కింద రుణాలు ఇప్పిం చేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం జయశ్రీ, శిక్షణ కో ఆర్డినేటర్ కె శివశంకర్, ట్రైనర్ రామమూర్తి, నర్సింలు, రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది





- ఉపాధ్యాయులు బాలికలను అన్ని రంగాలలో ప్రోత్సహించాలి
- విద్యార్థినిలు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదివి ఉన్నతంగా ఎదగాలి
- జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ
- ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించాలి
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.

రాయపోల్/ దౌల్తాబాద్ జనవరి 18 ప్రజా జ్యోతి :

విద్యార్థినిలు చదువుల్లో రాణించి ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల్లో మంచి ఉన్నతమైన స్థానాలను పొందాలని విద్యార్థినిలకు మంత్రి కొండ సురేఖ సూచించారు. శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల వద్ద నిర్మించిన బాలికల హాస్టల్ ను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మన్ చౌదరి తో కలిసి మంత్రి కొండ సురేఖ ప్రారంభించి, తాసిల్దార్ ఆఫీస్ వద్ద ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ నమూనా నిర్మాణానికి భూమి పూజ చేశారు.మండల కేంద్రంలో 1 కోటి 54 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మోడల్ స్కూల్ హాస్టల్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం ఇందిరమ్మ డబ్బులు బెడ్ రూమ్ నిర్మల భూమి పూజ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేరు ఫ్లెక్సీ పై లేకపోవడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో ఎమ్మెల్యే పేరు లేకపోవడం ఏంటని అధికారులపై మండిపడ్డారు. దీంతో కొద్దిసేపు బీఆర్ఎస్ కార్యకర్తలు గొడవకు దిగడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, తొగుట సిఐ లతీఫ్ ఎస్ఐలు వారిని వారించారు. అనంతరం మంత్రి కొండ సురేఖ కలగచేసుకొని అధికారిక కార్యక్రమాలు, ప్రజలకు అందించే పథకాలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం,శంకుస్థాపనల్లో ఫ్లెక్సీ ల పై ఎమ్మెల్యే పేరు లేకుండా మళ్లీ పునవృతం కావద్దని అధికారులను ఆదేశించారు. మంత్రి కొండ సురేఖ అభివృద్ధి పనులను ముగించుకొని వెళ్తున్న క్రమంలో తన వాహనాన్ని ఆపి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పలు రికార్డులు పరిశీలించి చిన్నారులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని అంగన్వాడి సూపర్వైజర్ గిరిజను,అంగన్వాడి టీచర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, తాసిల్దార్ చంద్రశేఖర్ రావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు, టీఆర్ఎస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రైమోద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,

## దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కు ఘన నివాళి



రాయపోల్/ దౌల్తాబాద్ జనవరి 18 ప్రజా జ్యోతి:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29 వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించడం జరిగిందని టిడిపి దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పులిగారి రమేష్ గౌడ్ అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఐక్యత కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడి సంక్షేమం అభివృద్ధి పథకాలు అమలు చేస్తూ తెలుగు ప్రజల కీర్తిని దేశవ్యాప్తంగా చాటారు. ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివని, పేద ప్రజలు మూడు పూటల కడుపునిండా అన్నం తినాలని ఉద్దేశంతో రెండు రూపాయలకు కిలో బియ్యం, చేనేత వస్త్రాల పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా ఎంతో మంది పేదల కుటుంబాలలో వెలుగులు నింపిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుడ్ల లక్ష్మీనారాయణ గౌడ్, ఆడెపు ఎల్లయ్య, నాయకపు బిక్షపతి గౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి కీర్తిని ప్రపంచ నలుమూలల చాటింది నందమూరి తారక రామారావు



కేశంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు టిడిపి పార్టీ మండల అధ్యక్షులు చుక్క శేఖర్ గౌడ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు భాషకు తెలుగు వారికి గుర్తింపు తీసుకొచ్చిన మహా నాయకుడు అని ఆయన అన్నారు ఎన్టీఆర్ నటుడిగా కాకుండా టాప్ హీరోగా తెలుగు సినీ పరిశ్రమను ఏలి అనంతరం ప్రజల కోసం రాజ కీయంలోకి వచ్చి వారి సమస్యలు తెలుసుకుని సీఎంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించి రెండు రూపాయల కిలో బియ్యం ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని ఎంతో మందికి దైవంలా నిలిచారని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో గ్రామ ఉపాధ్యక్షులు పుట్నాల గణేష్ నాయకులు శ్రవణ్ కుమార్ శ్రీను రవి మల్లేష్ ప్రసాద్ జనార్ధన్ జగదీష్ పరమేష్ సంతోష్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు

## వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి:ఏఎస్ఐ ఆంజనేయులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి18:**

నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు కోస్గి పట్టణ కేంద్రంలో ఏఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించి రోడ్డు భద్రత నియమాల పై అవగాహన కల్పించారు. అదే విధంగా అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించారు .ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు .ఈ సందర్భంగా ఏఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వివాహనాలు నడపరాదు,మైనర్ డ్రైవింగ్ చేయరాదని చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు ఉండాలని, నెంబర్ ప్లేట్లు లేకపోతే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితం గా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఏఎస్ఐ తెలిపారు.

## కౌడిపల్లి షటిల్ టోర్నమెంట్లో ప్రథమ బహుమతి ఎం కృష్ణ టీం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 18**

గత వారం రోజులుగా కౌడిపల్లి మండల కేంద్రంలో జరిగిన షటిల్ టోర్నమెంట్ నేటితో ముగిసింది ఈ షటిల్ టోర్నమెంట్లో పలు గ్రామాల నుండి 18 జట్లు పాల్గొనగా మొదటి బహుమతి ఎం. కృష్ణ, షఫీ 3500 నగదు ద్వితీయ బహుమతి దుర్గా గౌడ్ దుర్గయ్య 2500 గెలుపొంది నగదు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో ఈ టోర్నమెంట్ స్పాన్సర్ బీస పురుషోత్తం క్రీడా కారులు భుజరంపేట మల్లేశం బీస భూషణం ఆంజనేయులు నర్సింలు రమేష్ సంగమేశ్వర్ మురళి సత్యం ఆర్గనైజర్స్ వంశీ విజయ్ పాల్గొన్నారు.

## మల్లన్న సాగర్ నుండి నీటిని విడుదల

**తొగుట జనవరి18 (ప్రజా జ్యోతి):**

మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి నీటిని దుబ్బాక కెనాల్ కి రాష్ట్ర అటవీ. దేవాదాయక శాఖ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ కొండ సురేఖ మండల పరిధిలోని ఎల్లారెడ్డి పేట శివారు లో శనివారం రోజున నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 టీఎంసీల నీరు ప్రాజెక్టులో నిల్వ ఉందని 500 వందల క్యూసెక్ నీటిని విడుదల చేసినట్టుగా దీని ద్వారా 72 చెరువులకు. కుంటలునిండుతాయాన్నారు. రైతులకుదసాగునీటి సమస్యలు రాకుండా చూస్తామన్నారు. ఈ కార్య క్రమం లో దుబ్బక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్య. జిల్లా అదనప కలెక్టర్ అబ్దుల్ హమీద్. దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. పూజ హరీ కృష్ణ అధికారులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**రాయపోల్ /దౌల్తాబాద్ ప్రజా జ్యోతి:**

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేయడంతో పాటు ఆడపిల్లల ఉన్నత చదువుల కోసం అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. మండల కేంద్రంలో రూ. కోటి 54 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆదర్శ పాఠశాల వసతి గృహం, ఇందిరమ్మ గృహ నమూనా నిర్మాణానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లల విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ విద్యా సంస్థలలో అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఉపాధ్యాయులు బాలికలను అన్ని రంగాలలో ప్రోత్సహించాలని పేర్కొన్నారు.విద్యార్థినిలు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణలో మొక్కలు నాటాలని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో చురుగ్గా పాల్గొనాలని అన్నారు. మోడల్ స్కూల్ కు అవసరమైన సిసి రోడ్డు, స్ట్రీట్ లైట్లు, సోలార్ విద్యుత్ సౌకర్యాలను కల్పిస్తామన్నారు. ఫ్లెక్సీ పై ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేరు లేకపోవడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు గొడవకు దిగడంతో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, తొగుట సిఐ లతీఫ్, ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ లు కార్యకర్తలను సముదాయించారు. మంత్రి కొండ సురేఖ కలగజేసుకొని మళ్లీ పునరాగం కాకుండా అధికారులకు



ఆదేశించారు. అంగన్వాడి 4 వ సెంటర్లో ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. చిన్నారులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట ఆర్డీవో సదానందం, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి లింగస్వామి, తహసీల్దార్ చంద్రశేఖర్ రావు, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, మండల విద్యాధికారి కనుక రాజు, మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్ వివిధ శాఖల అధికారులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే ఛాంపియన్ షిప్-2025 ప్రారంభం

**– జపాన్ కారాటే అసోసియేషన్ ఇండియా అద్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహణ**

**ముషీరాబాద్, జనవరి 18 (ప్రజా జ్యోతి) :**

జపాన్ కారాటే అసోసియేషన్ ఇండియా(జేకేఏఐ) అద్వర్యంలో హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదిక ఐదు రోజులపాటు నిర్వహించనున్న మొదటి జేకేఏ ఇండియా ఇన్విటేషనల్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్-25 పోటీలు శనివారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను, జెకెఎ హెడ్ క్వార్టర్స్ ఇన్స్ ట్రక్టర్ 8వ డాన్ ఇమురా షిహాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జేకేఏ ఇండియా చీఫ్ ఇన్స్ ట్రక్టర్, 7వ డాన్ ఆనంద రత్న సిహాన్ మాట్లాడుతూ 18 నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ పోటీలలో మొదటి మూడు రోజులు జాతీయ స్థాయి క్రీడాకారులకు రెండు రోజులు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులకు పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ పోటీలలో ఎనిమిది సం.ల నుండి 72 సం.ల వయసుగల కరాటే క్రీడాకారులు పాల్గొంటున్నారని, న్యూజిలాండ్, అమెరికా, శ్రీలంక, రష్యాలతోపాటు కజకిస్తాన్ కు చెందిన పలువురు కరాటే క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఇది భారత దేశంలో అత్యంత ప్రాచుర్యం పొందిన మార్షల్ ఆర్ట్స్ లో కరాటే ఒకటిని అన్నారు. కరాటే సాధన ఫిట్నెస్, బలం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, వంటి ప్రయోజనాలు అందిస్తుందని తెలిపారు. కరాటే సమర్థవంతమైన




స్వీయ రక్షణ టెక్నిక్ కావడం చాలా మంది అమ్మాయిలు కూడా ఆకర్షిస్తుందని తెలిపారు. తమ అసోసియేషన్ లోని పలువురు అభ్యాసకులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న పథకాలు సాధించారని తెలిపారు. ఈ పోటీలల్లో 25 రాష్ట్రాలకు చెందిన యువత పాల్గొనడం కరాటేకు పెరుగుతున్న ప్రజాదారులకు నిదర్శనమని తెలిపారు. జీకేఏ ప్రారంభించి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో పాల్గొనందుకు ప్రపంచం నలుమూలల నుండి 1200 మంది హాజరు కాగా వారిలో 125 మంది విదేశీయులు, 400 మంది తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు ఉన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో జెకెఎ హెడ్క్వార్టర్స్, 7 వ డాన్ లు తానియామా షిహాన్, హిరయామా షిహాన్,ఆనంద్ రత్న షిహాన్, జెకెఎ ఇండియా చీఫ్ ఇన్స్ట్రక్టర్ 4వ డాన్ హీరోస్ సెన్సి, తెలంగాణ చీఫ్ స్ట్రక్టర్ రాపోలు సుదర్శన్ పాల్గొన్నారు.

## ఆక్స్ ఫర్డ్ స్కూల్లో ప్రొఫైలాక్సిస్ ప్రివెంటివ్ హెల్త్ ప్రోగ్రామ్ ప్రారంభం

**ముషీరాబాద్, జనవరి 18 (ప్రజా జ్యోతి) :**

ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ ప్రొఫైలాక్సిస్ ప్రివెంటివ్ హెల్త్ ప్రోగ్రామ్ను ప్రారంభించినట్లు స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్ తెలిపారు. ఇది ప్రాజెక్ట్ కార్ట్ బ్లాంశ్కి అనుబంధంగా టెక్ అవాంట్-గార్డ్(టీఏజీ), కార్ట్ బ్లాంశ్ రిజిస్టర్డ్ స్కూల్స్, ఫిషర్ మెడికల్ వెంచర్స్తో కలిసి చేపట్టిన ఒక పునాదిపరమైన చర్య అన్నారు. ఈ ప్రోగ్రామ్ మొత్తం పాఠశాల సముదాయం యొక్క శారీరక, మానసిక సంక్షేమాన్ని మెరుగుపర్చడానికి డిజైన్ చేయబడిన ఒక సమగ్ర యత్నం అన్నారు. ఇందులో అడోలసెంట్ హెల్త్ ప్రోగ్రామ్, ఫిజికల్ హెల్త్ కియోస్క్లు, మానసిక ఆరోగ్య మద్దతు సేవలు, కౌన్సెలింగ్ కియోస్క్లు, టెలిమెడిసిన్ సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. ముఖ్య అతిథులుగా ప్రొఫైలాక్సిస్ కు చెందిన డా.జుగల్ కిర్షోర్(ఎంబీబీఎస్, ఎంఏఎంసీ, ఎండీ-కమ్యూనిటీ మెడిసిన్, ఏఐఐఎంఎస్) వర్చువల్గా పాల్గొన్నారు. గెస్ట్ ఆఫ్ హానర్గా డా.మెఘనా(ర్యూమటాలజిస్ట్), డా.అపర్ణ (గైనకాలజిస్ట్) శారీరక ఆరోగ్య కియోస్క్ పరికరాన్ని ప్రారంభించి, పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఇది విద్యార్థుల ఆరోగ్యానికి, కుటుంబ సంక్షేమానికి మార్పును తీసుకొచ్చే అవకాశం కలిగిఉందన్నారు. టాగ్ సీఈఓ అలి



సైత్ మాట్లాడుతూ డిజిటల్ ఇన్నోవేషన్ హెూలిస్టిక్ ఎడ్యుకేషన్ను ముందుకు తీసుకు పోవడంలో కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి కార్యక్రమాలను మద్దతు ఇవ్వడంలో కీలకమైనదని తెలిపారు. ఈ పరికరం నివారణ ఆరోగ్య పరిష్కారాలలో ఒక అద్భుతమైన ముందడుగును సూచిస్తుందన్నారు.

# రైతు భరోసా పథకానికి అనర్హమైన భూములను గుర్తించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జనవరి 18 (ప్రజాజ్యోతి ప్రతినిధి):

వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను గుర్తించి వారిని రైతు భరోసా పథకానికి అనర్హులుగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు రైతు భరోసా పథకం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి,మండలాల వారీగా వ్యవసాయ భూములు, సాగు చేయలేని భూముల విస్తీర్ణం,వాటి గుర్తింపు విధానాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా పథకానికి సంబంధించి 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.సాగు జరగని భూములను క్షేత్రస్థాయిలో గుర్తించి,ఆ భూములను రైతు భరోసా పథకానికి అనర్హులుగా ప్రకటించాలని అధికారులకు సూచించారు. చెరువులు, పౌల్ట్రీ ఫారమ్‌లు ఉన్న భూములను గుర్తించి వాటిని తొలగించాలన్నారు.గ్రామ పటాలు,కాడాస్ట్రియల్ పటాల ఆధారంగా భూములను సమర్థవంతంగా గుర్తించాలన్నారు.ఈ సర్వేలో నలా కన్వర్షన్ భూములకు ప్రొసీడింగ్స్ నమోదు చేయాలి,భూ సేకరణ చేసిన భూములకు ఫైల్ నంబర్లు ఉండాలి,ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు లేదా



లేఔట్లు ఉన్న భూములను వ్యవసాయేతర భూములుగా పరిగణించాలని, రాళ్లు, రప్పలు ఉన్న భూములకు ఫీల్డ్ విజిట్ నిర్వహించి,అవి రైతు భరోసా పథకానికి అనర్హమైన భూములుగా గ్రామ సభలో వివరించాలని అధికారులకు ఆదేశించారు. సంక్షేమ పథకాల అమలును ప్రారంభించనున్న నేపథ్యంలో మండల స్థాయి అధికారులందరూ నిబద్ధతతో పని చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, ఆర్డీఓ శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఏడీఏ సంగీత లక్ష్మి, అన్ని మండలాల తహసీల్దార్లు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్డుకున్న చేతులే. హారతులు పడుతున్నాయి కెసిఆర్ కృషి తోనే ప్రాజెక్ట్ ల నిర్మాణం



- ఈరోజు కోసమే ఎన్నో ఏళ్లుగా ఎదురుచూశాం
- తాము ప్రాజెక్టులు ప్రధాన కాలువలు నిర్మిస్తే నేటి ప్రభుత్వం చిన్న కాలువలు కూడా నిర్మించడం లేదు
- మల్లన్న సాగర్ కాలువకు నీటి విడుదల చేసిన దుబ్బాక ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి
- మల్లన్న సాగర్ నుండి నీటిని విడుదల చేసిన మంత్రి కొండ సురేఖ

రాయపోల్ /దుబ్బాక

మల్లన్న సాగర్ ప్రాజెక్టు వద్దంటూఆరోజు అడ్డుకున్న చేతులే ఈరోజు గోదారమ్మకు హారతులు పడుతున్నాయని దుబ్బాక ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు ద్వారా దుబ్బాక, సిద్దిపేట, సిరిసిల్లా నియోజకవర్గాల్లోని చెరువు, కుంటలను నింపడానికి మల్లన్న సాగర్ కాలువలోకి నీటి విడుదల కార్యక్రమాన్ని జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు కొండా సురేఖ తో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కాలువలో గోదారమ్మకు పూలు చల్లి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాడు ఇక్కడ ప్రాజెక్టు నిర్మిస్తామంటే, వీళ్లు ప్రాజెక్టులు కడతారా..మనం చూస్తామా అంటూ శతవిధాలుగా అడ్డుకున్న చేతులే.. నేడు గోదారమ్మకు హారతులు పడుతుండటం మనం చూస్తున్నామని, ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఆనాడు తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు వస్తాయని ఉద్యమ నాయకుడుగా కేసీఆర్ చెప్పడం జరిగిందని, సీఎంగా చేసి చూపించడం జరిగిందన్నారు . ఈ ప్రాంతంలో కాలువల ద్వారా నీళ్లు ఏరోజు వస్తాయా అని ఎదురు చూసిన రైతులకు కెసిఆర్ కృషి తో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వారి కళ నెరవేరిందన్నారు. భూగర్భ జలాలు తగ్గి పంటలు ఎండిపోతున్నాయని, మల్లన్న సాగర్ నీళ్లు వదిలి పంట పొలాలకు ప్రాణం పోయాలని ఇక్కడి ప్రాంత రైతులు తమ దృష్టికి తీసుకెళ్లగా ఈరోజు కాలువలోకి నీటిని విడుదల చేసుకున్నామన్నారు.కరువు కాలంలో పంట పొలాలను కాపాడటానికి ప్రాజెక్ట్ లు నిర్మించి ఆదుకున్న మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు లకు దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గ రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కాళేశ్వరం కూలి పోయిందన్న కాంగ్రెస్ నాయకులు నేడు విడిచిన గోదావరి జలాలు కాళేశ్వరం నుంచి వొచ్చినవి కావా అని ప్రశ్నించారు.. ముందు చూపుతో ప్రాజెక్ట్ లు నిర్మించిన కెసిఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతతో ఉండాలన్నారు.. ఏడాది కాలంగా దుబ్బాక నియోజకవర్గం లో కాలువలు నిర్మించాలని ప్రభుత్వం కు విజ్ఞప్తి చేసినా చీమ కుట్టనట్లే వ్యవహరిస్తున్నారన్నారు.. ప్రభుత్వం కు రైతుల మీద ప్రేమ ఉంటే వెంటనే కాలువలు పూర్తి చేయాలన్నారు.. అలాగే కూడవెల్లి వాగు తో పాటు రామాయంపేట, చిన్న శంకరంపేట కాలువలకు నీళ్లు విడుదల చేయాలన్నారు. పాత పనులకే కొత్త పూత అన్నట్లు గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన పనులకే నేడు శంకుస్థాపన లు, ప్రారంభిత్సవాలు చేసుకోవడం జరిగిందన్నారు. మల్లన్న సాగర్ కాలువ ద్వారా తొగుట, దుబ్బాక, సిద్దిపేట, నంగునూరు, నారాయణరావుపేట, ముస్తాబాద్ మండలాల్లోకి 80 వరకు చెరువు, కుంటల్లోకి నీళ్లను విడుదల చేయడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, చివరి కాలువ వరకు నీళ్లను తీసుకెళ్లి చెరువు, కుంటలు నింపి పంటలను కాపాడటం జరుగుతుందన్నారు. కార్యక్రమం లో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, రాష్ట్ర నాయకులు మనోహర రావు, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ కె హరికృష్ణ రెడ్డి, నాయకులు బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బోధనం కనకయ్య, దోమల కొమురయ్య, చిలువేరి మల్లారెడ్డి, బక్క కనకయ్య, వేల్పుల స్వామి, ఎండీ కలీమోద్దీన్, సిరినేని గోవర్ధన్ రెడ్డి, మంగ నర్సింలు, సూతరి రమేష్, తదితరులు పాల్గొన్నారు..



# మెగా జాబ్ మేళా




జహీరాబాద్, జనవరి 18( ప్రజా జ్యోతి న్యూస్ )

పట్టణములో మొట్ట మొదటి సారి మన ప్రియతమ నాయకులు దివంగత మహమ్మద్ ఫరీద్ ఉద్దీన్ (మాజీ మంత్రి) ప్రేమపూర్వక స్మృతిలో 23 జనవరి గురువారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 వరకు వీరి సంరక్షకత్వంలో మహమ్మద్ తన్వీర్ బి.సివిల్ (ఎక్స్ టి ఎస్ ఐ డి సి చైర్మన్) ఈవెంట్ ఆర్గనైజ్ సపోర్టెడ్: మహ్మద్ ఇమ్రాన్ మొహియుద్దీన్ ఏరోనాటికల్ ఇంజనీర్ (ఏఐఎంఐఎం సీనియర్ నాయకుడు) మన్నన్ ఖాన్ (డెక్కన్ బ్లాస్టర్స్ చైర్మన్) సమక్షంలో ఈ కార్యక్రమం జరగనుంది .ఆసక్తి గలవారు చిరునామా: ఫ్రెండ్స్ గార్డెన్ ఫంక్షన్ హాల్, తాండూరు రోడ్, అనుభవం ఉన్న వారందరికీ మేము ఉద్యోగార్థులకు స్వాగతం. పలుకుతున్నాము ఆసక్తి గల అభ్యర్థులు నేరుగా ఇంటర్వ్యూకు హాజరై, పాల్గొన్నాలని కోరుచున్నారు ఆసక్తి గలవారు మినిమం 10 వ తరగతి పాస్ అయి ఉండాలి మరిన్ని వివరాల కోసం ఈ నెంబరులను7993152408, 7799569751, 9346817857 సంప్రదించగలరని అన్నారు.

## భవిష్యత్తు అంతా విజ్ఞానంపైనే ఆధారం21 నుండి 25 వరకు పుదుచ్చేరి లో వైజ్ఞానిక ప్రదర్శన

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ (ప్రజాజ్యోతి ), 18 జనవరి,

కలెక్టరేట్ కార్యాలయంలో ఈ నెల 7 నుండి 9 వరకు జరిగిన రాష్ట్రస్థాయి విజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థులను శనివారం కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భవిష్యత్తు మొత్తం విజ్ఞానం మీదే ఆధారపడి ఉందని, వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం గర్వకారణం అని తెలిపారు విద్యార్థినీ,విద్యార్థులకు ఎంతో ప్రయోజికంగా ఎదగాలన్నారు. ఇదే స్ఫూర్తితో ఈ నెల 21 నుండి 25 వరకు పుదుచ్చేరిలో జరిగే దక్షిణ భారత స్థాయి ప్రదర్శనలో రాణించి జిల్లాను మంచి పేరు తేవాలని సూచించారు. ఎంపికైన వారు(1) శివ చైతన్య జిల్లా పరిషత్ హై స్కూల్ లింగాయపల్లి చీకోడ్,(2) అంజన్యశ్రీ మనూష గీత హై స్కూల్ మంబోజి పల్లి మెదక్,(3) యుమన్, గీతా స్కూల్ మెదక్,ఈ కార్య క్రమంలో విద్యాధికారి రాధాకిషన్, సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఏఎంఓ సుదర్శన మూర్తి పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ బలోపేతానికి అధ్యాపకులు కృషి చేయాలి

– జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్

వికారాబాద్ ప్రతినిధి, జనవరి 18(ప్రజా జ్యోతి):



ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ బలోపేతానికి అధ్యాపకులు కృషి చేయాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం, తెలంగాణ వికారాబాద్ జిల్లా క్యాలెండరు ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారని వారికి సరైన మార్గదర్శనం చేయాల్సిన బాధ్యత అధ్యాపకులదే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ళు వెంకటేశ్వర్ రావు, సురేశ్వర స్వామి ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం తెలంగాణ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్, కార్యదర్శి మంజుల, ఉపాధ్యక్షులు మల్లి నాథప్ప స్టేట్ కౌన్సెలర్ పండరి, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి బుచ్చయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ నోడల్ అధికారి శంకర్ ను సంఘ సభ్యులు సన్మానించారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

బషీరాబాద్ జనవరి 18 ప్రజా జ్యోతి



అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బషీరాబాద్ మండలం బాబు నాయక్ తండా కు చెందిన జె. ప్రీతి కి రూ.2,50,000 (రెండు లక్షల యాభై వేలు) ఎల్ఓసీ మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు చెక్కును అందించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధారసింగ్ ఉత్తమ్ చంద్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

– ఎస్ ఐ మహమ్మద్ గౌస్

కొల్చారం (ప్రజాజ్యోతి ) జనవరి 18:



ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కొత్త నంబర్ల నుండి ఫోన్ వస్తే ఎలాంటి ఓటీపీలు తెలుప వద్దని ఎస్సై మహమ్మద్ గౌస్ ప్రజలకు సూచించారు. శనివారం నాడు మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని వ్యాపార వాణిజ్య కేంద్రమైన రంగంపేట గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త కొత్త నంబర్ల నుండి మీ ఫోన్ లకు ఫోన్ వచ్చినప్పుడు మీరు ఫోన్ లేపిన వెంటనే మీ ఫోనుకు బహుమతి వచ్చింది ఓటిపి తెలుపమని అడుగుతుంటారు వారిని నమ్మవద్దని ఎవరికీ కూడా ఏ లాంటి ఓటీపీలు తెలుపవద్దన్నారు. యువకులు కొత్త కొత్త యాప్ లా ద్వారా ఆన్లైన్ లోన్లు తీసుకొని మోసపోతున్నారని ఆన్లైన్ రుణాలకు అలవాటు పడి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని వెల్లడించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రంగంపేట గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

– ముదిరాజ్ సంఘం నాయకులు శివ ముదిరాజ్

– చేవేళ్లలో ముదిరాజ్ ప్రజా చైతన్య యాత్రకు స్వాగతం పలికిన నాయకులు

చేవెళ్ల జనవరి 18(ప్రజా జ్యోతి):



కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ముదిరాజ్ ప్రజా చైతన్య యాత్ర నిర్వాహకుడు శివ ముదిరాజ్ అన్నారు. శనివారం ముదిరాజ్ ప్రజా చైతన్య యాత్రకు చేవెళ్ల పట్టణంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు ఊరడి నరసింహులు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ రాబిన్ గుడ్ పండగ సాయన్న ముదిరాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివ ముదిరాజ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముదిరాజ్ లను బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మారుస్తానని సీఎం మాట ఇచ్చాడని ఇచ్చిన మాట నెరవేర్చలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జనాభాలో సుమారు 14% ఉన్న తమకు బిసి డి రిజర్వేషన్ ఉండటం వల్ల సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో వెనుకపడుతున్నామని, ఎలాగైనా బీసీ ఏ లోకి మార్చి న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో కులగణన అనంతరం ముదిరాజ్ కులానికి శాసనసభ సీట్లను కేటాయించాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ముదిరాజ్ సంఘం యువజన అధ్యక్షుడు తెలుగు శ్రీనివాస్, మాదారం గోపాల్, ఊరడి రాంప్రసాద్, కావలి శ్రీనివాస్, బట్టి గారి గణేష్, కృష్ణమోహన్, నరేష్, శివకుమార్, కావలి నవీన్ కుమార్, భార్గవ్, రాజు, జనార్దన్, చేవెళ్ల నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణను చంపుతామంటున్నారంటూ ఫిర్యాదు

– ఎస్ఐ మధుకు ఫిర్యాదు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

– మాల మహానాడు అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై చర్యలు తీసుకోవాలి

యాచారం, జనవరి 18 (ప్రజాజ్యోతి):



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను కొట్టి చంపుతామంటున్న రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆ నాయకులు శనివారం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మధుకు ఫిర్యాదు చేశారు. ఆ నాయకులు మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు జరిగినప్పుడే అంబేద్కర్ ఆశించిన కల నెరవేరుతుందని ఈ నేపథ్యంలో 30 ఏళ్లు సుదీర్ఘకాలం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ పోరాటం కొనసాగుతుందన్నారు. వర్గీకరణ కోసం అహర్నిశలు పాటుపడుతూ నేడు లక్ష్యసాధన దిశగా సాగుతున్న సమయంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధినేత మందకృష్ణ మాదిగను కొట్టి చంపుతామంటూ ప్రకటనలు గుప్పిస్తున్న రామ్మూర్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇది ఇలా ఉండగా మందకృష్ణ మాదిగను కొట్టి చంపుతామంటూ బహిరంగ ప్రకటన చేసిన వ్యవహారం పత్రికల్లో కూడా ప్రచురింపబడిందని ఈ విషయమై ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకుని మందకృష్ణ ప్రాణాలు కాపాడాలని కోరారు. మండల అధ్యక్షుడు ముళి మహేష్ మాదిగ, మండల అధికార ప్రతినిధి మస్కు యాదగిరి మాదిగ, సహాయ కార్యదర్శి మస్కు శ్రీనివాస్ మాదిగ, జేఏసీ ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతుల సాయిలు మాదిగ బోడ అబ్బయ్య మాదిగ, తొట్ల యాదయ్య తదితరులు వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

## గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ మరియు వ్యవసాయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ఒకరోజు వర్క్‌షాప్

హైదరాబాద్, 18 జనవరి 2025:



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్ "గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్ మరియు వ్యవసాయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ " అనే అంశంపై ఒక-రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించింది. వ్యవసాయం, పశుపోషణ, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ మరియు స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి)లలోని కీలక సవాళ్లను పరిష్కరించడంలో. వర్క్‌షాప్ లక్ష్యాలను మరియు AIలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ యొక్క విజన్‌ను వివరించిన NIRDPR డైరెక్టర్ జనరల్ అయిన Dr. G.నరేంద్ర కుమార్ IAS స్వాగత ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది. శ్రీ J. R. K.రావు, IAS (రిటైర్డ్), OSD-కమ్-ఇంటీరిమ్ కోఆర్డినేటర్, గ్రామీణ పాలనలో ఏకీకరణకు సంబంధించిన వర్క్‌షాప్ మరియు రోడ్‌మ్యాప్ నుండి అంచనాలపై అంతర్దృష్టులను అందించారు. ప్రారంభోపన్యాసం శ్రీ ఎన్.ఎన్. సిన్హా, IAS(రిటైర్డ్), భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మాజీ కార్యదర్శి. గ్రామీణ జీవనోపాధి మరియు పాలనను పెంపొందించడంలో AI యొక్క పరివర్తనాత్మక పాత్రను అతను హైలైట్ చేశాడు, సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించగల సామర్థ్యాన్ని నొక్కి చెప్పాడు. సాంకేతిక సెషన్లలో AI లో CoE స్థాపనపై IAS , డైరెక్టర్ జనరల్, NIRDPR ద్వారా ప్రదర్శన ఉంది, ఆ తర్వాత విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ (డా.) శివేందు అభివృద్ధి కోసం AI సాధనాలపై వర్చువల్ సెషన్‌ను కలిగి ఉంది. సౌత్ ఫ్లోరిడా, వ్యవసాయం, పశుపోషణ, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ మరియు స్వయం సహాయక సంఘాలు అనే ఐదు అంశాలకు సంబంధించిన కీలక సవాళ్ల మరియు అవకాశాలపై నిపుణులు చర్చించారు. RD&PR సెక్రటరీ / ప్రిన్సిపల్ సెక్రటరీ / డైరెక్టర్ల క్యాడర్‌లలో వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 12 రాష్ట్రాల ప్రతినిధులు శ్రీ. ఎం. రఘునాదన్ రావు, తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ కార్యదర్శి AI పరిష్కారాల ద్వారా పరిష్కరించగల నిర్దిష్ట సమస్య ప్రకటనలను సమర్పించారు. ప్రతి నేపథ్య ప్రాంతానికి మూడు కీలక సమస్యలు గుర్తించబడ్డాయి మరియు ఉపకమిటీలు చర్య తీసుకోదగినAI-ఆధారిత వ్యూహాలను నిర్వచించడానికి ప్రతిపాదించబడ్డాయి.సబ్‌కమిటీలను ఏర్పాటు చేయడం, రాష్ట్ర భాగస్వామ్యాన్ని పెంపొందించడం మరియు CoE కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌ను రూపొందించడంపై చర్చతో వర్క్‌షాప్ ముగిసింది. వారి ముగింపు వ్యాఖ్యలలో, డాక్టర్ జి. నరేంద్ర కుమార్, IAS,AI ఆధారిత గ్రామీణ పరివర్తనను నడపడానికి సహకారం మరియు ఆవిష్కరణల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. సుస్థిర గ్రామీణాభివృద్ధికి సాంకేతిక అనుసంధానం యొక్క కొత్త శకానికి నాంది పలికిన డా.ఎం.వి.రవిబాబు ధన్యవాదాలతో వర్క్‌షాప్ ముగిసింది.

# మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు తోడ్పడాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 18(ప్రజాజ్యోతి):**

మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సమాజానికి తోడ్పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. శనివారము కలెక్టరేటలోని కాన్ఫరెన్సు హాలు నందు ఎక్సైజ్, విద్యాశాఖ, జిల్లా సంక్షేమ సంక్షేమ, వ్యవసాయ, పోలీస్ వివిధ శాఖల అధికారులతో మాదకద్రవ్య నిర్మూలనపై సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ కుమార్ తో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ.... మాదక ద్రవ్యాలు తీసుకోవడం వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థల్లో, వసతి గృహాల్లో మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. గ్రామాలలో పర్యటించే క్రమంలో మహిళా స్వయం సంఘాలు, అంగన్వాడి టీచర్లు, స్వచ్ఛంద సంస్థలు మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే నష్టాలపై అవగాహన చేపట్టాలని ఆయన సూచించారు. మత్తు పదార్థాల నివారణలో భాగంగా వ్యవసాయ పొలాల్లో గంజాయి పండించడంపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో పూర్తిగా మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు సాగుతూ వెళ్లాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా రైలు, రోడ్డు మార్గాలలో గంజాయి విక్రయదారులు వచ్చే అవకాశం ఉన్నందున వాటిని అడ్డుకు కునేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహిస్తూ అడ్డుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశం లో అదనపు ఎస్పీ హనుమంత రెడ్డి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి , డిఇఓ రేణుకా దేవి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డి సి హెచ్ ఓ ప్రదీప్, డివైఎస్ఓ హనుమంతరావు, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి శంకర్ నాయక్, అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**- మోడల్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు**

**- పి ఎన్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గణపురం రాఘవేందర్ గౌడ్**

**కుల్కచర్ల మండలం 18 ప్రజా జ్యోతి**

మిత్రమా మళ్లీ ఎప్పుడు కనబడతావు అంటూ 1995-96 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకున్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రం కు చెందిన డొల్లి మాధవి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం అర్ధరాత్రి 11:30 సమయంలో తుది శ్వాస విడిచారు. ప్రస్తుతం మృతురాలి కుటుంబ సభ్యులు మహబూబ్నగర్ పట్టణంలో నివాసం ఉంటున్నారు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు మహబూబ్నగర్ చేరుకొని ఆమె పార్థివ దేహానికి నివాళు లర్పించి ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు అనంతరం తమ వంతు సహాయంగా అంత్యక్రియలు నిమిత్తం ఐదు వేల రూపాయలు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ కళ్ల ముందు సంతోషంగా తిరిగిన స్నేహితురాలు నేడు లేదనే విషయం జీర్ణించుకోలేక కన్నీళ్లు పెట్టుకున్నారు. పేదరికంలో ఉన్న ఆమె కుటుంబాన్ని ఆదుకునేందుకు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారి కుమారులకు భరోసా కల్పించారు. అనంతరం అక్కడికి చేరుకున్న పీఎన్ పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గణపురం రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ పిల్లల చదువుపై ఆటంకం కలగకుండా ఉన్నత చదువులు చదివేందుకు సహకారం అందిస్తానని ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చంద్రప్రకాష్, అల్లం శ్రీనివాస్ (ఈటీవీ తెలంగాణ), పగిడాల నరసింహులు (వార్త దినపత్రిక) పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్... కుటుంబ సభ్యులను ఓదారుస్తూ ఆర్థిక సహాయం అందజేస్తున్న మోడల్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు.



# అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందాల కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి18( ప్రజా జ్యోతి):**

అర్హులైన పేద ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శనివారం రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల అందజేతపై సంబంధిత శాఖల అధికారులతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన వారికి అందేవిధంగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పరిశీలన ప్రక్రియను పూర్తిచేసి ఆదివారం (రేపు) మధ్యాహ్నం లోపు నివేదికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. సాగు వినియోగంలో లేని భూములు, ఫామ్ హౌస్, రిసార్ట్ లలో నిర్మాణాలు చేపట్టిన భూములను కూడా గుర్తించి నివేదికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.జూమ్ సమావేశం లో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిపిఓ జయసుధ, డిసిఎస్ఓ మోహన్ బాబు, వ్యవసాయ శాఖ ఏడిఏ స్వరూప రాణి, హౌసింగ్ పిడి కృష్ణయ్య, ఆర్డీఓ వాసుచంద్ర లు పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ పంటతోపాటు అంతర పంటలతో మంచి ఆదాయం

**-రైతు నారాయణరెడ్డి**



**తాండూర్ జనవరి 18 ప్రజా జ్యోతి:**

వ్యవసాయ అధికారులతో పాటు ఆర్టికల్చరల్ అధికారుల సూచనల మేరకు తన మూడేకరాల వ్యవసాయ భూమిలో ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తున్నానని రైతు నారాయణ రెడ్డి గుర్తు చేశారు. వివరాల్లోకి వెళితే తాండూరు మండలం బెల్కటూర్ గ్రామానికి చెందిన రైతు నారాయణరెడ్డికి చెందిన మూడు ఎకరాల వ్యవసాయ పొలములో ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయడం జరుగుతుందని చెప్పారు.అట్టి పంట ద్వారా మూడు నుండి నాలుగు సంవత్సరాల అనంతరం పంట ఆదాయం వస్తుందని చెప్పారు. ప్రభుత్వం ద్వారా ఆయిల్ ఫామ్ పంట కోసం పెట్టుబడి సహాయం కూడా అందుతుందన్నారు. అధికారుల సూచనల మేరకు ఆయిల్ ఫామ్ పంట మధ్య ఉన్న ఖాళీ స్థలంలో అంతర పంటలను సాగు చేస్తున్నన్నారు. దీంతో మూడు ఎకరాల భూమిలోని ఆయిల్ ఫామ్ సాగు తో పాటు అంతర పంటలుగా పూలతోటతో పాటుగా టమాట, వంకాయ వంటి కూరగాయల పంటలను సాగు చేశానని చెప్పారు. దీంతో తనకు మంచి ఆదాయం కూడ వస్తుందని పేర్కొన్నారు. ఆయిల్ పంప్ పంట సాగు చేయడంతో కేవలం మొక్క ఉన్న ప్రదేశం తప్ప మిగతా ప్రాంతమంతా అంతర పంటలను సాగుచేయడానికి అనువుగా ఉందన్నారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో నిలిచిపోయిన ఏకైక వ్యక్తి ఎన్టీ రామారావు

**- కూకట్ పల్లి జనసేన పార్టీ నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**



**కూకట్ పల్లి, జనవరి 18 (ప్రజా జ్యోతి) :**

ఒక రూపాయికి కిలో బియ్యం అందించి, మద్యపానాన్ని నిర్మూలించిన ఏకక నాయకుడు ఎన్టీ రామారావు అని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఉమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని వసంత నగర్ కాలనీలో గల ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక తారక రామారావు విగ్రహానికి కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ ,పాదం సూర్యా, పులగం సుబ్బు, బలిజేపల్లి శంకర్రావు, చాంద్ భాషా , గుమ్మడి ఉపేంద్ర, కిషోర్ మరియు కాలనీ వాసులు నందమూరి తారక రామారావు అభిమానులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట కప్ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి



కూకట్ పల్లి, జనవరి 18 (ప్రజా జ్యోతి) :

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి చేతుల మీదుగా కేపీహెచ్బీ కల్చర్ వెల్ఫేర్, స్పోర్ట్స్ అసోసియేషన అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట కప్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శేరి సతీష్ రెడ్డిని అభినందిస్తూ క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవరావు, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ పి నాగిరెడ్డి, బి బ్లాక్ ప్రెసిడెంట్ తుమ్మా వేణు, అల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ మొయినుద్దీన్, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, నరసింహ, కొండల్ రెడ్డి, రేష్మ, కుమ్మ బాబు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

– డిసిసి మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్ స్వామి





చేవెళ్ల జనవరి 18(ప్రజా జ్యోతి):

రైతులతో మమేకమవుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిసిసి మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్ స్వామి అన్నారు. ఇటీవల గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ప్రమాణస్వీకారం చేసిన చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాండు యాదవ్ ను శనివారం డిసిసి మాజీ అధ్యక్షుడు వెంకటస్వామి,పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, రామన్నగూడ మాజీ సర్పంచ్ నడిముల్ల లావణ్య శంకర్, ముడిమ్యాల మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్దన్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కష్టపడి పార్టీలో పనిచేసిన వారిని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుంది అనడానికి పాండు యాదవ్ ఎన్నిక నిదర్శనం అని అన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉంటే ప్రమాదాలు నివారించవచ్చు





– జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి జనవరి 18(ప్రజా జ్యోతి):

రోడ్డు భద్రత పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉంటే ప్రమాదాలు నివారించవచ్చని వికారాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. జనవరి ఒకటవ తేదీ నుండి 31 జనవరి వరకు జరిగే మాసోత్సవాలలో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపట్టారు. వాటిలో భాగంగా జిల్లావ్యాప్తంగా వాహన చోదకులకు రోడ్డు భద్రతా నియమాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో గత ఏడాది సగటున 5 లక్షల మంది రోడ్డు ప్రమాదాలకు గురి కాగా, అందులో 1.70 లక్షలమంది, రాష్ట్రంలో 6000 మంది ప్రమాదాల వలన చనిపోవడం జరిగిందని ఆయన తెలిపారు. దీనిని అరికట్టాలంటే వాహన చోదకులు, ప్రయాణికులు, ప్రజలు అందరూ రోడ్డు భద్రత పైన అవగాహన పెంచుకోవడం వలన, ప్రతి ఒక్కరూ వాటిని పాటించడం వలన సదరు ప్రమాదాలని నివారించవచ్చని తెలిపారు. టూ వీలర్ పై ప్రయాణం చేయువారు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలని, కార్లలో ప్రయాణించినప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం వల్ల కొన్ని వందల ప్రాణాలు కాపాడబడ్డాయని వాటిని నిర్లక్ష్యం చేయరాదన్నారు. మద్యం సేవించి, ఫోన్ మాట్లాడుతూ ఇతర ప్యాసింజర్లతో మాట్లాడుతూ మ్యూజిక్ వంటివి ఆపరేట్ చేస్తూ డ్రైవింగ్ చేయడం వలన దృష్టి మరలి ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అలాగే మితిమీరిన వేగంతో వాహనాలను నడప రాదని పరిమిత వేగం లోనే జాగ్రత్తగా డ్రైవింగ్ చేయవలెనని సూచించారు. షార్ప్ కర్వ్ బ్లైండ్ కర్వ్ లలో ఓవర్టేక్ చేయవద్దు .ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న స్థలాల వద్ద ఓవర్టేక్ చేయరాదని స్కూల్ జోన్ల వద్ద, పనిజరుగు ప్రదేశాలలో వేగాన్ని తగ్గించి వెళ్ళాలన్నారు. పొగ మంచు, ధూళి, చీకటిగా ఉన్న సొరంగాల నుండి వెళ్లేటప్పుడు నెమ్మదిగా వెళ్ళాలని కుడి ఎడమవైపు లకు తిరిగేటప్పుడు అడ్వాన్సుడ్ గా ఇండికేటర్ వేసి సైడ్ చూపించి తిరగవలెనన్నారు. కారులో నుండి కుడి వైపు దిగుతున్నప్పుడు ఏవైనా వాహనాలు వెనక నుండి వస్తున్నాయో లేదో చూసుకునే దిగడం. అధిక దూరాలు ప్రయాణం చేసేటప్పుడు మధ్య మధ్యలో కొద్ది సేపు విశ్రాంతి తీసుకోవడం తప్పనిసరి. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వాహనాన్ని జాగ్రత్తగా నడపవలెను. కొన్ని రకాల దగ్గు మందులు ఎలర్జీ మాత్రలు నిద్రని కలుగజేస్తాయి కావున వాటిని వాడే వారు తప్పనిసరి పరిస్థితులలో డ్రైవింగ్ చేయాల్సి వస్తే ఇటువంటి మాత్రలను వాడకూడదన్నారు. డ్రైవర్లు తమ తమ వాహనాల ఫిట్నెస్ మరియు వివిధ భాగాలు కండిషన్లో ఉండేలా చూసుకోవాలి. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ను కలిగి ఉండాలి. వాహన ఇన్సూరెన్స్ , పొల్యూషన్ తదితర పత్రాలు వెంట ఉంచుకోవాలి. పిల్లలు ,గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, దివ్యాంగులు గల ప్రదేశాలలో వేగాన్ని తగ్గించి జాగ్రత్తగా నడపవలెను. వాహనంలో వారి భద్రత తో పాటు పాదాచారుల భద్రత కూడా తమ బాధ్యతగా భావించి డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలని నడపవలెనని తెలిపారు. పాదాచారులకు జాగ్రత్తలు తెలియజేస్తూ ఎల్లప్పుడూ ఫుట్పాత్ పైనే నడవడం, ఎక్కడబడితే అక్కడ కాకుండా జీబ్రా క్రాసింగ్ ల వద్ద రోడ్డు దాటడం, జీబ్రా క్రాసింగ్ లేని పక్షాన ఐదు సూత్రాల కెర్బ్ డ్రిల్ అనగా" ఎ. రోడ్డు చివర ఆగడం బి. కుడివైపుకి చూడడం సి.ఎడమవైపుకు చూడడం డి.మళ్ళీ కుడివైపుకు చూడడం ఇ.ఎటువంటి వాహనాలు రానట్లయితే అప్పుడు రోడ్డు దాటడం" సూత్రాన్ని పాటించడం. నిలకడగా ఉన్న వాహనం వెనుకనుండి గాని ముందు నుండి గాని రోడ్డు దాటకుండా ఉండడం ట్రాఫిక్ సిగ్నల్స్ ని పాటించడం వంటివి పాటించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని సూచించారు. బస్సులలో ప్రయాణించు వారు ఫుట్ బోర్డు పై ప్రయాణం చేయరాదని ఆటో లలో పరిమితికి మించి ప్రయాణం చేయరాదు అన్నారు. రైల్వే గేటు దాటునప్పుడు దగ్గర్లో రైలు రావడం లేదని నిర్ధారించుకున్న తర్వాతే దాటవలెనని అన్నారు. జిల్లాలో గల వివిధ పాఠశాలల్లో కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత, రోడ్డు నియమాలు, మరియు వాటి ఉల్లంఘన చర్యల పైన అవగాహన కల్పించారు. ఈ భద్రతా మాస ఉత్సవాలలో భాగంగా జిల్లాలో పోస్టర్ విడుదల , కరపత్రాల పంపిణీ తో పాటు, బస్టాండ్, ఆటో స్టాండ్ , రైల్వే స్టేషన్, పాఠశాలలు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ర్యాలీలు నిర్వహించారు. రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఆటోలలో గ్రామ గ్రామానికి ప్రచారం చేయిస్తున్నారు. ప్రజలందరికీ అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీ వెంకట్ రెడ్డి తో పాటు ఎం వి ఐ లు జోసఫ్ హాల్ట్ , వీరేంద్ర నాయక్ , ఏ ఎం వి ఐ లు లు కిషోర్ , శ్రీలక్ష్మి ,వరుణ్ కుమార్ , హెడ్ కానిస్టేబుల్ వెంకట్ యాదవ్, కానిస్టేబుల్స్ రాఘవేంద్ర , ప్రియాంక గౌడ్, లత, జాషువా, శ్రీను రవాణా శాఖ సిబ్బంది ,వాహనదారులు , ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఇనుమడింప జేసిన మహానేత ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

– పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరకపూడి గాంధీ



కూకట్ పల్లి, జనవరి 18 (ప్రజా జ్యోతి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని మెయిన్ రోడ్ లో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథి శేర్లింగంపల్లి పీఏసీ చైర్మన్ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాల్గొని రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేశారని, అదేవిధంగా విద్య ఆరోగ్య ఉచిత బియ్యం పథకం పెట్టి ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి ఎంతో మేలు చేశారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక నాయకులు దేవినేని ప్రసాద్ రామకృష్ణ వెల్ఫేర్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, సంజీవరెడ్డి, చంద్రకాంత్ రావు, మేక శివరాం ప్రసాద్, శ్రీనివాసరావు, శ్రీధర్ రావు, కుమార్, సాయి కృష్ణ, రామ్మోహన్ రావు, వెంకటేశ్వరరావు, లింగం తదితరులు పాల్గొని ఎన్ టి రామారావు విగ్రహానికి నివాళులర్పించారు.

# ఉమామహేశ్వర క్షేత్రంలో హెూమంలో పాల్గొన్న చైర్మన్ మాధవరెడ్డి

**- నాలుగో రోజు కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు**

నాగర్ కర్నూల్ జనవరి 18( ప్రజా జ్యోతి ప్రతినిధి)



శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వర క్షేత్రంలో శనివారం దుర్గాసూక్త హెూమాల్లో పాల్గొన్న ఉమామహేశ్వర క్షేత్ర ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి ఈవో శ్రీనివాసరావు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో నాలుగో రోజు ఉమామహేశ్వర క్షేత్రంలో స్వామివారికి ఉదయం గవ్వెంత పూజలు అమ్మవారి అభిషేకం సహస్ర నామార్చన రుద్రాభిషేకం రుద్ర హెూమం సాయంత్రం నాలుగు గంటలకు దుర్గ సుప్త హెూమాలు నంది వాహన సేవ కనులవిందుగా భక్తజన సందోహంతో పూజా కార్యక్రమాలు చైర్మన్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాగా బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉమ్మడి జిల్లాల నుంచి భక్తులు అధికంగా వస్తున్న నేపథ్యంలో భక్తుల కు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ సూచనల మేరకు కమిటీ ద్వారా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉమా మహేశ్వర ఆలయంలో హెల్త్ క్యాంప్ నిర్వహించామని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ నల్లమల్ల ప్రాంతంలో రంగాపూర్ గ్రామంలో వెలిసిన రెండు పుణ్యక్షేత్రాలు ఉన్నాయని రంగాపూర్ గ్రామంలో నిరంజన్ షావలి దర్గా ఉమామహేశ్వర క్షేత్రం ఉత్సవాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో కుల మతాలకు అతీతంగా ఉమ్మడి జిల్లాల నుంచి రెండు పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించి తమ మొక్కుబడులను తీర్చుకుంటూ ,మతసామ్రాస్యానికి ప్రత్యేకగా ఈ ప్రాంత ప్రజలు ఆదర్శంగా నిలుస్తారని ఆలయ చైర్మన్ బీరం మాధవ్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో ఉమామహేశ్వర క్షేత్రాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ సహాయ సహకారాలతో ఎండోమెంట్ అధికారుల దాతల సహకారంతో ఉమామహేశ్వర క్షేత్రాన్ని అభివృద్ధి చేయడమే తమ ఏకైక అభిమతమని చైర్మన్ పేర్కొన్నారు. అదే మాదిరిగా భక్తుల సేవార్థం ప్రత్యేక బస్సులను కొండపైకి ఆలయం వద్ద వచ్చేటట్లు ఏర్పాటు చేశామని ఆయన వ్యాఖ్యానించారు. దేవుడు రూపంలో చైర్మన్గా వచ్చినా అవకాశాన్ని అన్ని విధాలుగా సద్వినియోగం చేసుకొని ఆలయ అభివృద్ధి కొరకే నిరంతరం కార్యచరణ రూపొందించి, అభివృద్ధిలో మమేకమై ఆలయం అభివృద్ధి చెందే విధంగా తమ కృషి ఉంటుందని ఆలయ ఈవో శ్రీనివాసరావు చైర్మన్ మాధవరెడ్డి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాధవరెడ్డి ఈవో శ్రీనివాసరావు పాలకమండలి సభ్యులు పవన్ తిరుపతయ్య గౌడ్ భజన మండలి కమిటీ బృందం భక్తులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తాం

**- టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్**

నాగర్ కర్నూల్ జనవరి 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి)



జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని, జర్నలిస్టుల భవిష్యత్కు భరోసాగా నిలుస్తామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ అన్నారు. పట్టణం లోని పటేల్ ఫంక్షన్ హాలులో ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధుగౌడ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో జర్నలిస్టుల వైద్యం, పిల్లల విద్య, ఇతర సమస్యలపై ఇబ్బందులు పడుతున్నారని, వాటి సాధన కోసం కేబినెట్లో జీఓ తీసుకొచ్చే విధంగా యూనియన్ పని చేస్తుందన్నారు. ఎన్నో ఏళ్ల నుండి జర్నలిస్టుల సంక్షేమం కోసం యూనియన్ పని చేస్తుందన్నారు. 60 ఏళ్లుగా జర్నలిస్టుల పక్షాన పోరాడుతున్న ఏకైక యూనియన్ టీయూ డబ్ల్యూజేనన్నారు.

**డివిజన్ టి యు డబ్ల్యు జె (ఐ జె యు)నూతన కమిటీ ఎన్నిక**

అచ్చంపేట డివిజన్ టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నూతన కమిటీని రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్, జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములునాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్ణయ్య, శ్యాంసుందర్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేసోజు సాయిబాబు, ప్రధాన కార్యదర్శిగా కొండపల్లి వెంకటయ్య, కోశాధికారిగా లక్ష్మీపతి, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, వెంకటేష్, తాహేర్, హరీష్, సహాయ కార్యదర్శులుగా రాములునాయక్, రవీందర్, సాధిక్, గౌరవాధ్యక్షులుగా శ్రీనివాసరావు, రాజు, వెంకటేష్, గౌరవ సలహాదారులుగా బాల్‌రాజు, శేఖర్, ప్రచార కార్యదర్శులుగా ఎగ్బాల్, సహజానందం, మండలాల కన్వీనర్లుగా ఆంజనేయులు(అచ్చంపేట), నిరంజన్‌గౌడ్(బల్మూర్), ప్రవీణ్ (పదర), బుచ్చయ్య (అమ్రాబాద్), బాలరాజు (ఉప్పునుంతల), శంకర్ నాయక్ (లింగాల), నరేష్ (చారగొండ), నరేష్ (వంగూరు)లను ఎన్ను కున్నారు. అనంతరం 63 మంది సభ్యత్వం డబ్బులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు పవన్, రమేష్, శ్రీధర్, నారాయణరావు, కుమార్, నాగేశ్వర్‌రావు, రాజశేఖర్, భరత్, రవి, శ్రీను, అరవింద్ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

శామీర్ పేట్, జనవరి 18,(ప్రజాజ్యోతి)



ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని మాజీ కార్మిక శాఖ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం శామీర్ పేట్ మండలం మజీద్ పూర్ గ్రామానికి చెందిన అబ్బగౌని శంకరమ్మ కు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 52,500 రూపాయల చెక్కును శంకరమ్మ కుమారుడు బిక్షపతి గౌడ్ కు ఎమ్మెల్యే మల్లారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంకట్ రెడ్డి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అబ్బగౌని శ్రీకాంత్ గౌడ్, అబ్బగౌని వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ మోడల్ స్కూల్ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి నివాళులు అర్పించారు



మొయినాబాద్ జనవరి 18 (ప్రజా జ్యోతి)

మొయినాబాద్ మండల పరిధిలోని హిమాయత్ నగర్ రెవిన్యూ లో గల ఎన్టీఆర్ మోడల్ స్కూల్ మరియు కళాశాలలో నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి నిర్వహించి వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి గా ఉన్న సందర్భంగా ఆయన చేసిన మేలులు, బడుగు బలహీన వర్గాలకు చేసిన మంచిని అదేవిధంగా విద్యకు ఇచ్చిన ప్రాధాన్యతను యాజమాన్యం కొనియాడారు. ఆయన ఒక యుగపురుషుడు అని ఎన్టీఆర్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ యాజమాన్యం కొనియాడారు. ఆయన స్థాపించిన విద్యాసంస్థలో పని చేయడం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ డా ఎమ్ వి రామారావు, డైరెక్టర్ వెంకటేశ్వరరావు కాలేజీ ప్రిన్సిపాల్ కే శ్రీనివాసరావు మరియు, లెక్చరర్స్, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## చేవెళ్లలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



చేవెళ్ల జనవరి 18(ప్రజా జ్యోతి):

నటసార్వభౌముడు మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి వేడుకలు శనివారం చేవెళ్ల అడక్ కమిటీ సభ్యులు సుభాన్ గౌడ్ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా చేవెళ్ల కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్ హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలుగువారి ఖ్యాతిని విశ్వమంతా చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని అన్నారు. రాష్ట్రంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో గూడెపు రాఘవులు, కత్తి తమోదనరావు, శ్రీహరి యాదవ్ గౌతమ్ ధర్మయ్య, కృష్ణ యాదవ్, అశోక్ గౌడ్ రాజు, అల్లడ మల్లారెడ్డి, దండు మాణిక్యం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూముల సర్వే ను పరిశీలించిన తాసిల్దార్ బి వెంకటేష్

(ప్రజా జ్యోతి) /18/జనవరి/ 2025/

కృష్ణ మండలం హిందూపూర్ గ్రామ శివారులో ఉన్న సాగుకు అవసరమైన సేద్యం, భూముల యొక్క వివరాలను రైతుల నుండి మండల తాహసిల్దార్ బి వెంకటేష్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహిం చారు, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా నిగు తేల్చేందుకు ఈ సర్వే చేస్తామని తాసిల్దార్ బి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దావరి, అమర్ నాథ్, అస్టెంట్ అగ్రికల్చర్ అధికారి అభిలాష్ మరియు జూనియర్, రికార్డు అసిస్టెంట్ పాల్గొన్నారు.

# కొడిపల్లి లో రెండు ఇళ్లలో చోరి



కొడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 18

మండల కేంద్రమైన కొడిపల్లి లో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రెండు ఇళ్లలో దొంగతనం చేశారు నరసాపూర్ సిఐ జాన్ రెడ్డి కొడిపల్లి ఏ ఎస్ ఐ విట్టల్ తెలిపిన వివరాల ప్రకారం కొడిపల్లి గ్రామానికి చెందిన నసీరుద్దీన్ ఇల్లు యొక్క తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న ఐదు తులాల బంగారం 1,88 వేల రూపాయల నగదు గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకుపోవడం జరిగిందన్నారు దాదాపుగా నసీరుద్దీన్ ఇంట్లో నుండి మూడు లక్షల ఇరవై ఎనిమిది వేల విలువగల వస్తువులు నగదు దొంగలు ఎత్తుకెళ్లడం జరిగిందన్నారు అదేవిధంగా కొడిపల్లి గ్రామంలో అద్దె ఇంట్లో నివసిస్తున్న నాచారం లావణ్య ఇంటి తాళం పగలగొట్టి లావణ్య ఇంట్లో నుండి దాదాపుగా 30 వేల రూపాయల విలువ గల ఆభరణాలు ఎత్తుకపోవడం జరిగిందన్నారు నసీరుద్దీన్ మరియు నాచారం లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఏఎస్ఐ విట్టలు తెలిపారు.

## పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకోబోతున్న శ్రీరంగాపురం రంగనాయక స్వామి ఆలయం

– కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి, జనవరి 18 (ప్రజా జ్యోతి):

వనపర్తి నియోజకవర్గంలో పేరెన్నికగన్న శ్రీరంగపురం మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి వారి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం 1కోటి 50 లక్షలు మంజూరు చేసినట్లు ఒక ప్రకటనలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ నిధుల మంజూరు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహా, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి లకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.రంగనాయక స్వామి ఆలయంతో పాటు శ్రీరంగ సముద్రం రిజర్వాయర్ ఉన్నందువలన ఈ ప్రాంతం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందని ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మారిస్తే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధికి నోచు కుంటుందని, బోటింగ్ సౌకర్యం, సుందరీ కరణ, లైటింగ్, గార్డెన్స్ నిర్మాణం, కాటేజ్ లో ఏర్పాటు, రెస్టారెంట్లు ఏర్పాటు, కాలినడక దారులు లాంటి పలు ఏర్పాట్లు చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి

– ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి, జనవరి 18 (ప్రజా జ్యోతి) :

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు తెలుగు నేలపై నిలిచే ఉంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాలు శనివారం కూకట్ పల్లి నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు ఆయన అభిమానులు వాడ వాడల ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ పరిధి వసంత నగర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలుగుజాతి కీర్తి పతాక తెలుగుజాతి వెలుగు రేఖ నందమూరి తారక రామారావు అని దేశ దేశాలలో ఆయన తెలుగువారికి ఒంటి చేత్తో ఘన కీర్తిని సాధించి పెట్టారని కొనియాడారు. రాజకీయాలకే రాజకీయాలు నేర్పారని రాజకీయాలను పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సంక్షేమానికి వినియోగించిన మహానుభావుడన్నారు. అటు నటనలోనూ ఇటు రాజకీయములను రారాజుగా వెలుగొందిన రామారావు జీవితం



నేటి యువతకు ఆదర్శప్రాయం అన్నారు. అనంతరం నిజాంపేట్ రోడ్ త్రివేణి నగర్ చౌరస్తాలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు టిడిపి జనార్దన్ మరియు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ తో తో కలిసి బండి రమేష్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా అభిమానులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదానం చేసిన వారికి ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున సర్టిఫికెట్స్ ప్రధానం చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# తెలుగుజాతి కీర్తిని లోకానికి చాటిన నందమూరి

అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 18( ప్రజా జ్యోతి )

విశ్వవిఖ్యాత నటసార్వభౌములు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని హయత్ నగర్ లో వర్ధంతి వేడుకలను యువ నేత, తెలంగాణ తెలుగు యువత మాజీ అధికార ప్రతినిధి, మల్కాజ్గిరి పార్లమెంట్ అడాప్ కమిటీ సభ్యులు సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా హయత్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన చేతుల మీదుగా రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి మాట్లాడుతూ సినీ పరిశ్రమలో తనదైన శైలిలో విభిన్న పాత్రలు పోషించి తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. శ్రీరాముడు శ్రీకృష్ణుడు మహావిష్ణువు ఇలా సినిమాలో ఏ పాత్ర పోషించిన భగవంతుడు ఇలాగే ఉంటాడేమో అనే విధంగా నటించి ప్రేక్షకులను



మెప్పించి నటరత్నగా ఎదిగారన్నారు. అటు రాజకీయంగా ఇటు నటుడిగా రెండు రంగాల్లో రాణించి తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను విశ్వవ్యాప్తం చేసిన ఘనత నందమూరి తారక రామారావు కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు మరాటి బిక్షపతి, మనసురాబాద్ డివిజన్ అధ్యక్షులు దుర్గ మల్లేష్ యాదవ్, ఎల్బీనగర్ తెలుగు యువత అధ్యక్షులు కాటిపాక ప్రవీణ్, సీనియర్ నాయకులు బాతుకుల శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, కుమార్ యాదవ్, జనికి మహేందర్, సామ జాన్ రెడ్డి, సుధాకర్ గౌడ్, రమేష్ గౌడ్, సాహిత్ కుమార్, శివ నాయక్, రాజు నాయక్, వినోద్ నాయక్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్త్ సిటి రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులు

– భూ నిర్వాసితులకు చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలి

– సీపీఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు అంజయ్య

– భూ నిర్వాసితుల కోర్కెలు గొంతెమ్మ కోరికలు కావు



యాచారం, జనవరి 18 (ప్రజాజ్యోతి):

కోట్లకు పడగలెత్తుతున్న భూములకు లక్షలు ఇచ్చి చేతులు దులుపుకోవడం సరైంది కాదని సీపీఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు అంజయ్య అన్నారు. కుర్మిద్ద పరిధిలో మంగలిగడ్డ మర్లకుంట పోతుబండ తండాలలో సీపీఎం పార్టీ నాయకుల బృందం ఫోర్త్ సిటీ రోడ్డులో భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులను శనివారం కలిశారు. అంజయ్య మాట్లాడారు. 2013 చట్ట ప్రకారం మార్కెట్ రేట్ ప్రకారం నష్టపరిహారం మూడు రేట్లు పెంచి ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ఫోర్త్ సిటీ రోడ్డుకై మొత్తం 144 ఎకరాల భూమి తీసుకుంటుందని పట్టా భూమి 30 ఎకరాలు ఉండగా మిగతా భూమి ఫార్మాసిటీకి పోయిన భూమి వుందన్నారు. రైతుల ఎందరో ఈ భూముల్లో తమ జీవనాధారం కొనసాగిస్తున్నారని భూములను తక్కువ ధరకు తీసుకుంటే తాము తమ పిల్లలు బ్రతికేది ఎట్లా అని రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. భూములు సేకరించే విషయంలో గ్రామసభలు నిర్వహించి రైతుల అభిప్రాయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితుల కోర్కెలు గొంతెమ్మ కోరికలు కావని ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు.

# రైతు భరోసా సర్వేపై క్షేత్రస్థాయి పరిశీలన





కొడంగల్ జనవరి 18 (ప్రజా జ్యోతి న్యూస్:

ఐ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోయే రైతు భరోసా పథకం సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టిన రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు. శనివారం కొడంగల్ మండలం చి ట్లపల్లి , రుద్రారం తదితర గ్రామంలో రైతు భరోసా పథకం భాగంలో వ్యవసాయేతర భూములను పరిశీలన చేపట్టారు, ప్లాట్లు, వ్యవసాయ యోగ్యం లో లేకుండా ఉన్న భూములు, వెంచర్లు చేసిన భూములు , తదితర వాటిని రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించడం జరుగుతోందని , నిజమైన రైతుకు, అన్యాయం జరగకుండా చూడడం తమ బాధ్యతని , రైతులు సాగు చేస్తున్న తమ భూములకు కచ్చితంగా రైతు భరోసా పథకం అందుతుందని అందులో భాగంగానే సర్వే నిర్వహించడం జరుగు తుందని అధికారులు తెలిపారు . సర్వేలో పాల్గొన్న రెవెన్యూ అధికారులు డిటి అనిత , ఆర్ ఐ రాఘవేందర్ , జూనియర్ అసిస్టెంట్ అవిటి రాజ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు ఏఎస్ఓ రాజేందర్ రెడ్డి , ఏ ఈ ఓ లు ఐజాక్ హెరాల్డ్ , శ్రీపతి రెడ్డి ,తో పాటు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ రెడ్డి , వెంకటయ్య గౌడ్ , ప్రకాష్ రాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ఎర్రమట్టి రవాణా చేస్తున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

- మూడు టిప్పర్లు ఒక జెసిబి ఒక కారు స్వాధీనం
- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు
- జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, జనవరి 18(ప్రజా జ్యోతి):

అక్రమంగా ఇసుక, ఎర్రమట్టి రవాణా చేస్తున్నా వారిపైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు నిర్వహించి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తో పాటు టీం అధికారులు జిల్లాలో అక్రమంగా ఇసుక, ఎర్రమట్టి రవాణా చేస్తున్నా 8 మందిని అదుపులోకి తీసుకోని మూడు ఇసుక ట్రాక్టర్లు, ఎర్రమట్టి తరలిస్తున్నా మూడు టిప్పర్ లు, ఒక జేసీబీ, ఒక కార్, 4 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని వారిపైన ఆయా పోలీస్ స్టేషన్స్ పరిధిలలో కేసులు నమోదు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధన్నారం గుట్ట నుండి ఎర్రమట్టిని తరలిస్తున్నా ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని మూడు ఎర్రమట్టి లోడ్ చేసిన టిప్పర్ వాహనాలు, ఒక జేసీబీ, ఒక కార్, 4 సెల్ ఫోన్లు వారి నుండి స్వాధీనం చేసుకొని వారిపైన వికారాబాద్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ట్రాక్టర్ మరియు యాలాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ట్రాక్టర్ లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకొని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారిపైన ఆయా పోలీస్ స్టేషన్స్ పరిధిలలో కేసు నమోదు చేయించడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది. జిల్లా లో పిడిఎస్ బియ్యం, ఇసుక, ఎర్రమట్టి, మొరం అక్రమ రవాణాలు చేసిన, చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇట్టి కార్యకలాపాలకు పాల్పడిన, ప్రోత్సహించిన ఎంతటి వారు అయిన ఉపేక్షించేది లేదని, జిల్లాలో ఎవరైనాచట్టవ్యతిరేఖ, అసాంఘిక కార్యకలాపాలు పాల్పడిన, అక్రమంగా రావణాలు జరిపిన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారి ఆంజనేయులు సెల్ నెంబర్ 8712670022 ద్వారా సమాచారం అందించాలని ఎస్పీ తెలిపారు.



# అఖిల భారతీయ కోలి ముదిరాజ్ జాతీయ కార్యవర్గ సమావేశం

- పాల్గొన్న ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్

పరిగి, జనవరి 18 (ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్వర్యంలో ఆఖిల భారత కోలి ముదిరాజ్ జాతియ ముదిరాజ్ మహాసభ ఎగ్జిక్యూటివ్ సమావేశం 2025 ను తూర్పున హోటల్, కావూరి హిల్స్, మాదాపూర్ హైదరాబాద్ లో మాజీ ఎమ్మెల్సీ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అద్వర్యంలో సభ నిర్వహించారు. ఆఖిల భారతీయ కోలి ముదిరాజ్ జాతియ అధ్యక్షులు తోపాటు గుజరాత్ రాష్ట్ర మంత్రి కున్వర్జీ భాయ్ బవాలియా జీ ముఖ్య అతిథిగా ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ పాల్గొని సమావేశం నిర్వహించడం జరిగింది. జాతీయ అధ్యక్షులు పలు విషయాలపై నివేదిక చెయ్యడం జరిగింది. వివిధ రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకోవడం, అలాగే తెలంగాణాలో ముదిరాజ్ ల ప్రధాన సమస్య ఆయనా బిసి-డి నుండీ బిసి-ఏ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నీ రాష్ట్ర కోలి, ముదిరాజ్, ముత్తరసిలు పాల్గొన్నారు.






# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, జనవరి 18 (ప్రజా జ్యోతి):

జిల్లాలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. ప్రజలు కొత్త రేషన్ కార్డుల కొరకు మండలంలోని ప్రజాపాలన సేవా కేంద్రాల దగ్గర దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఈ నెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జరగనున్న గ్రామ సభల్లో కూడా కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అదేవిధంగా రేషన్ కార్డుల్లో కొత్త కుటుంబ సభ్యుల నమోదు కొరకు కూడా గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# మోహన్ భగవత్ ను దేశ బహిష్కరణ చేయాలి

-అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలి




నాగర్ కర్నూల్(టౌన్)జనవరి 18 ప్రజా జ్యోతి

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ను దేశ బహిష్కరణ చేయాలని,కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.బాల్నర్సింహా డిమాండ్ చేశారు.శనివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణాచారి భవన్ లో సిపిఐ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాల్ నరసింహ మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో దేశ హోం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ను అవమానించడం అంటే భారత రాజ్యాంగాన్ని అవమానపరిచినట్టేనని అందుకు అమిత్ షాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత రాజ్యాంగం మీద ఏమైనా ప్రేమ ఉంటే కేంద్ర హోమ్ శాఖ మంత్రిని పదవి నుంచి తొలగించాలన్నారు. అదేవిధంగా మోహన్ భగవత్ ఆర్ఎస్ఎస్ మతోన్మాదాన్ని ప్రేరేపిస్తూ దేశంలో అల్లర్లను సృష్టిస్తున్నారని,భారత రాజ్యాంగం మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు హెచ్.ఆనంద్ జీ, వార్ల వెంకటయ్య, కేశవులు గౌడ్, కార్యవర్గ, తన్నీరు నరసింహా, పెబ్బేటి విజయుడు, ఆర్. ఇందిరమ్మ కార్యవర్గం పాల్గొన్నారు.

## అనుమానాస్పద బాలిక మృతి పై డిఎస్పీ విచారణ



**సంగారెడ్డి జనవరి 18 (ప్రజాజ్యోతి)**

రాయికోడ్ మండల పరిధిలోని సంగాపూర్ గ్రామంలో ఇటీవల బావిలో అనుమానాస్పదంగా వైష్ణవి అనే బాలిక మృతి చెందిన ఘటనా స్థలాన్ని శనివారం జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ విషాద ఘటన గురించి సీఐ హనుమంతు తో కలిసి ప్రజలను ఈ ఘటన గురించి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై విచారణ చేస్తున్నామని డిఎస్పి తెలిపారు.

## స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కి ఘన నివాళి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా హయత్ నగర్ పట్టణంలో గల ప్రభుత్వ హాస్పిటల్ లో తెలంగాణ తెలుగు యువత మాజీ అధికార ప్రతినిధి మల్కాజ్గిరి పార్లమెంట్ అడాప్ కమిటీ మెంబర్ శ్రీ సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పండ్లు పంచి అదేవిధంగా ఆయన ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఆయన తెలుగు ప్రజలకు చేసినటువంటి సేవలను గుర్తు చేయడం జరిగింది అదేవిధంగా ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం అహర్నిశలూ పాటు పడతామని ఈ సందర్భంగా ప్రతిన బూనడం జరిగింది మరియు తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పునర్నిర్మానం చేసి ఆయన చూపిన దారిలో ముందుకెళ్లానమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు మరాటి బిక్షపతి ,మనసురాబాద్ డివిజన్ అధ్యక్షులు దుర్గం మల్లేష్ యాదవ్, ఎల్బీనగర్ తెలుగు యువత అధ్యక్షులు కాటేపాక ప్రవీణ్ సీనియర్ నాయకులు బాతుకుల శ్రీనివాస్ గౌడ్ ,సత్యనారాయణ గౌడ్ , కుమార్ యాదవ్ జనగ మహేందర్ , సామ జాన్ రెడ్డి ,సుధాకర్ గౌడ్ రమేష్ గౌడ్, సాహిత్ కొమ్మర్ల, శివా నాయక్ , రాజు నాయక్ వినోద్ నాయక్ , జనార్ధన్ మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొని ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయటం జరిగింది.

## ఇష్టంగా ఆడితే అన్నింటా విజయాలే రాష్ట్రస్థాయి చెస్ విజేతకు సన్మానం

**- బీఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్**

**వనపర్తి, జనవరి 18 (ప్రజా జ్యోతి):**



క్రీడాకారులు తమకు నచ్చిన ఈవెంట్లలో నైపుణ్యాలను పెంచుకోవాలని, ఇష్టంగా ఆడితే అన్ని రంగాల్లో విజయాలు చేకూరు తాయని వాకిటి శ్రీధర్ ఉద్బోధించారు. రాష్ట్రస్థాయి చెస్ విజేతను శ్రీధర్ తో పాటు కౌన్సిలర్ భార్గవి ప్రేమ్ నాథ్ రెడ్డి సన్మానించారు. జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వనపర్తి జిల్లాలో తెలంగాణ ఓపెన్ చెస్ చాంపియన్షిప్ అండర్- 11 స్థాయి చెస్ పోటీలలను నిర్వహించారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డుకు చెందిన డాక్టర్ రవిచంద్ర, శిరీషల కుమారుడు రవీష్ చంద్ర జూనియర్ చెస్- 11 సంవత్సరాలలోపు జరిగిన చెస్ పోటీ రాష్ట్రస్థాయి లో ప్రథమ బహుమతి పొందాడు. ఈ సందర్భంగా స్థానిక భారాస జిల్లా అధికార ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, స్థానిక కౌన్సిలర్ భార్గవి ప్రేమ్ నాథ్ రెడ్డి లు ఘనంగా సన్మానించి అభినంది ంచారు. ఈ సందర్భంగా జిల్లా భారత రాష్ట్ర సమితి అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ.. గత సంవత్సరం రాష్ట్రస్థాయిలో ఛాంపియన్ పొందిన బాబును అధిగమించి విజయం సాధించిన రవిచంద్ర ను ఘనంగా సన్మానించి అభినందించారు. ఇంకా మున్ముందు జాతీయస్థాయిలో ఈ యొక్క ప్రతిభను కనబరిచి తల్లిదండ్రులకు వనపర్తి ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని దీనికి రాష్ట్ర స్థాయిలో విజేత గా నిలిచిన రవీష్ చంద్ర ను తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని, సహాయ సహకారాలు మా వైపు నుండి సంపూర్ణంగా అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర తాతయ్య విశ్వ మోహన చారి సత్యనారాయణ చారి సత్యనారాయణ గౌడ్ మాధవ రావు పల్లి శ్రీనివాసులు ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం..

**- ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకం అందాలి**

**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

**వనపర్తి, జనవరి 18 (ప్రజా జ్యోతి):**



గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తూ, ప్రభుత్వ పరంగా అందజేసే పథకాలను ప్రతి ఇంటికి చేరేలా చూస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం శ్రీ రంగాపురం మండలం తాటిపాముల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. తాటిపాముల గ్రామంలో 70 లక్షల వ్యయంతో గ్రామంలో ప్రధాన సిసి రోడ్డు నిర్మాణం,18 లక్షల వ్యయంతో గ్రామంలోని పాఠశాలలో నిర్మించే అదనపు గదుల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను పెద్ద జీతగాడిలా పని చేస్తానని అన్నారు. రానున్న ఎన్నికల్లో సైతం ప్రతి గ్రామం నుంచి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎంపీపీలను కాంగ్రెస్ పార్టీ వారినే గెలిపిస్తే అభివృద్ధి త్వరితగతిన అవుతుందని, ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వ్యక్తులను గెలిపించాలని ఆయన కోరారు. తాటిపాముల గ్రామ శివారులోనే ఒక పెద్ద ఇండస్ట్రియల్ రాబోతుందని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నుంచి పిఎసిఎస్ దీర్ఘకాలికరణాలు తీసుకున్న రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వన్ టైం సెటిల్మెంట్ ఓటీఎస్ వెసులుబాటును కల్పించిందని అన్నదాతలందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో 5 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణం పనులు ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, వైస్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పార్వతమ్మ, వెంకటయ్య, నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ వాసుదేవారెడ్డి, తాసిల్దార్, ఎంపీడీవో పంచాయతీరాజ్ డి ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రగతికి బాటలు వేసేలా ఉపాధ్యాయులు విధులు నిర్వహించాలి

**-గైర్హాజరైన ఇద్దరు ఉపాధ్యాయులకు మెమో జారీ, జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్**

**నాగర్ కర్నూల్, (టౌన్)జనవరి 18 ప్రజా జ్యోతి**




విద్యార్థుల ప్రగతికి బాటలు వేసేలా ఉపాధ్యాయులు విధులు నిర్వహించాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు.నాగర్ కర్నూల్ మండల పరిధిలోని ఎండబెట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో అనధికారికంగా గైర్హాజరైన ఇద్దరు ఉపాధ్యాయులకు శనివారం జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్ మెమోలు జారీ చేశారు.సంక్రాంతి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభమైన తొలి రోజు నాగర్ కర్నూల్ మండలంలోని ఎండబెట్ల ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ఆకస్మికంగా తనకి నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విధులకు అనధికారికంగా గైర్హాజరైన ఇద్దరు ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసి మండల విద్యాధికారికి సమాచారం లేకుండా పెసలు పెట్టకుండా గైర్హాజరైనందుకు షోకాస్ నోటీసులు జారీ చేయాలని మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డికి ఫోన్లో ఆదేశించారు.సంబంధిత ఉపాధ్యాయులు సోమవారం జిల్లా విద్యాధికారి కార్యాలయానికి వచ్చి లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని ఆదేశాలిచ్చారు. ఉపాధ్యాయులు పాఠశాల విధులకు ముందస్తు లేకుండా, సెలవు పెట్టకుండా అనధికారికంగా గైరహాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేయాలని ఉద్దేశంతో పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం, పుస్తకాలు, నోట్ పుస్తకాలను సైతం అందిస్తుందని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో నమ్మకం పెంచేలా విధులు నిర్వహించాలన్నారు.మూడు రోజుల తర్వాత మళ్లీ పాఠశాలను సందర్శిస్తానని ఆలోని రిజిస్టర్లు అప్డేట్ చేయాలని ఆదేశించారు.

# సీపీఐ వంద సంవత్సరాల చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

చేర్యాల ప్రజాజ్యోతి :

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ వంద సంవత్సరాల చరిత్రను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. మండలంలోని ముస్త్యాల గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి మండల కౌన్సిల్ సభ్యులు గూడెపు సుదర్శన్ అధ్యక్షతన వహించారు. అనంతరం పార్టీ సభ్యత్వ కార్డులను కార్యకర్తలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రామిక రాజ్యమే లక్ష్యంగా ఆవిర్భవించిన సీపీఐ తెలంగాణ రైతన్న సాయుధ పోరాటం నిర్వహించి దున్నేవాడికే భూమి కావాలని నాలుగు వేల ఐదు వందల మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేసి పదిలక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిందన్నారు. ఈ దేశానికి సంపూర్ణమైన స్వాతంత్రం రావాలని అనేకమంది కమ్యూనిస్టు యోధులు పోరాడి స్వాతంత్ర ఉద్యమంలో అమరులయ్యారని గుర్తు చేశారు. నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి రజాకార్లను తరిమి కొట్టిన ఘనత సిపిఐ పార్టీకే దక్కిందన్నారు. నేడు జిల్లా కేంద్రంలో



జరిగే సిపిఐ వంద సంవత్సరాల ఉత్సవాల సభకు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, గ్రామ కార్యదర్శి మేనేపల్లి కిష్టయ్య, సీనియర్ నాయకుడు కేసిరెడ్డి బాల్ రెడ్డి, గూడెపు సుదర్శన్, చేర్యాల స్వామి దాసు, కేసిరెడ్డి మల్లారెడ్డి, బాలయ్య, పెంటయ్య, ఎల్లవ్వ, రాజేష్, కనకయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భూమి ఉన్న ప్రతి రైతు సహకార సంఘంలో సభ్యత్వం అవసరం: మంత్రి పొన్నం ప్రభాకర్

- సహకార సంఘాలు రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి
- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనం ప్రారంభం

కోహెడ, జనవరి 18 (ప్రజా జ్యోతి):

భూమి ఉన్న ప్రతి రైతు సహకార సంఘంలో సభ్యత్వం తీసుకోవడం అవసరమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కోహెడ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) నూతన కార్యాలయ భవనం, లాకర్, గోదాంను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం సహకార సంఘాలను బలపరుస్తుందని, అవి రైతులకే కాకుండా వ్యవసాయానికి కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒకప్పుడు 208 సహకార సంఘాలు ఉండేవి,కానీ కొన్ని సంఘాలు నిర్వీర్యమైపోవడం విచారకరమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త సహకార సంఘాలను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించిందన్నారు. ప్రతి రైతు సహకార సంఘ సభ్యుడిగా చేరాలని, ఇది వారి భవిష్యత్తుకు మేలు చేస్తుందని తెలిపారు.రైతులకు ప్రభుత్వం 2 లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తోంది. భూమి లేని ఉపాధి కూలీలకు ఏడాదికి రూ. 12,000 ఆర్థిక సహాయం అందించనుంది. జనవరి 26 నుంచి రైతు భరోసా కింద రైతులకు రూ. 12,000 అందిస్తామన్నారు. సాంకేతిక పంటల మార్పిడి ద్వారా అధిక ఆదాయం పొందే పంటలపై



శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సహకార సంఘాలు రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని, అవి అవినీతి రహితంగా రైతుల ప్రయోజనాలకు పనిచేయాలని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్, ప్యాక్స్ చైర్మన్ దేవేందర్ రావు,ప్యాక్స్ సెక్రెటరీ మల్లికార్జున్,హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ శివయ్య,సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, ఆర్డీఓ రామ్మూర్తి, ఎంపీడీవో జీ కృష్ణయ్య,ఎమ్మార్వో సురేఖ, కోహెడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిని నిర్మల జయరాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద ధర్మయ్య, వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి, బస్వరాజు శంకర్, శెట్టి సుధాకర్, భీమ్ రెడ్డి మల్లారెడ్డి, పిల్లి రాజయ్య, గోరిట్యాల లక్ష్మణ్, అన్నాడి జీవన్ రెడ్డి, కాంతాల శివారెడ్డి, బినవేని రాజేష్, చిలుపూరి సనత్ రెడ్డి,చింతకింది శంకర్, కర్ర రవీందర్, జగన్ రెడ్డి, డైరెక్టర్లు గ్రామ శాఖ అధ్యక్షులు ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర

చేర్యాల ప్రజాజ్యోతి :

రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా చేపట్టే సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర లో భాగంగా శనివారం సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రం లో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలోఘనంగా సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంత రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న,పిఎసిఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ ,మండల అధ్యక్షులు కొమ్మురవి, మాహదేవుని శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్మఆగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంజ మల్లేశం మహిళా పట్టణ అధ్యక్షురాలు వంగ జయ, నాయకులు బందిగ రాకేష్ కృష్ణ చిట్కూరి కమలాకర్ యాదవ్ అందె నాని బాబు కర్క




సంతోష్ రెడ్డి బూమని బాలరాజు బియ్య మహేష్ మారబోయిన ప్రకాష్ యాదవ్ హరీష్ అర్జున్ రెడ్డి వంగ ప్రసాద్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ



శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 18 :

శివ్వంపేట మండలం శభాష్‌పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆకుల జీవన్ సాయి తన సొంత నిధులతో స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆకుల జీవన్ సాయి మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసనం కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానే ఉంటానని అన్నారు,స్కూల్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ వాళ్ల కు బ్యాగులు పంపిణీ చేసిన ఆకుల జీవన్ సాయి కి కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు జ్యోతి,విజయ,విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రహితంగా కొనుగోలు కేంద్రాన్ని చేపట్టాలి

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



చేర్యాల ప్రజాజ్యోతి:

పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదు అని విమర్శించారు.రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో చేయలేదు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరాకు రూ.7500 ఇస్తానని ఇప్పటి వరకు ఇవ్వలేదు.అన్నారు వ్యవసాయానికి మాజీ సిఎం కేసీఆర్ చేసినంత సేవ దేశ చరిత్రలో ఎవరూ చేయలేదు.అన్నారు అనంతరం వేణుగోపాలస్వామి గుడిలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్పర్సన్ అంకుగారి స్వరూప రాణి ,వైస్ చైర్మన్ నిమ్మ రాజ్ కుమార్ రెడ్డి. కౌన్సిలర్ మంగోల్ చంటి,కో ఆప్షన్ సభ్యులు నాగేశ్వరరావు, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 22 న సిద్దిపేటలో సీతారాముల కళ్యాణం

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగి ఏడాది నిండిన సందర్భంగా సిద్దిపేటలో వార్షికోత్సవం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు గరిపల్లి లక్ష్మీ నాథం తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్డు శివం కాంప్లెక్స్ ఎదురుగా ఈనెల 22న అయోధ్య బాలరాముని విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవంలో భాగంగా సీతా రామచంద్ర స్వామి కళ్యాణం నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. వార్డు కౌన్సిలర్ దీప్తి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామివారి కల్యాణంలో సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో గోపిశెట్టి శరభయ్య, ఇరుకుల శేఖర్, బస్సు మహేష్, కొత్తూరు నాగేందర్, మద్ది శ్రీకాంత్, గరిపల్లి లక్ష్మణ్ కుమార్, సింహాచలం వినయ్ పాల్గొన్నారు.

## కీ.శే. నందమూరి తారక రామారావు వర్థంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ జనవరి 18(ప్రజా జ్యోతి )**

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు కీ.శే. నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర పల్లి చౌరస్తాలో కమ్మ సేవ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్ మరియు అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో కమ్మ సేవ సంఘం సభ్యులు బొడ్డు రవిశంకర్, మాజీ కౌన్సిలర్ రంగారావు, ఎస్. వీరబాబు, సురేష్, వేను, అమోగ నరేంద్ర, సురేంద్ర, శివరామ్ ప్రసాద్, సురేష్ బాబు, సాయి తులసి, ఝాన్సీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, న్.ఎం. సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, 130డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, హరి కిరణ్ పటేల్, శ్యామ్, నర్సింహా రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, రాజు చారి, కరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కోహెడలో మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ - స్వయం ఉపాధికి కొత్త దారి



-కుట్టు మిషన్లు - సర్టిఫికెట్ల పంపిణీ చేసిన - మంత్రి పొన్నం ప్రభాకర్



**కోహెడ,జనవరి 18(ప్రజా జ్యోతి):**

కోహెడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర భవన - ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సహకారంతో మహిళల నైపుణ్యాభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 90 రోజుల శిక్షణ పూర్తి చేసిన 30 మంది మహిళలకు కుట్టు మిషన్లు మరియు సర్టిఫికెట్లు అందజేశారు. మంత్రి మాట్లాడుతూ,మహిళలు భవిష్యత్తులో తమ కాళ్లపై నిలబడి ఆర్థిక స్వయం సమృద్ధిని సాధించడమే మా లక్ష్యం అని అన్నారు. NAC శిక్షణ పటిష్ఠంగా ఉండి, కార్మిక కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తరించనుంది. శిక్షణ పొందిన మహిళలు స్కూల్ పిల్లల డ్రెస్ కుట్టే కాంట్రాక్టులు పొందడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం శిక్షణతోపాటు సర్టిఫికెట్లు, బ్యాంకింగ్ సదుపాయాలను అందించేందుకు కృషి చేస్తోంది. NAC శిక్షణ పొందిన వారికి మండల స్థాయిలో ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేస్తామన్నారు. మహిళలు కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పాటునందించడమే కాకుండా, ఆదాయ మార్గాలను అన్వేషించి కుటుంబాలను బలపర్చాలి. ఈ కార్యక్రమం మీ జీవితాల్లో స్వయం ఉపాధి అవకాశాలకు మార్గదర్శిగా నిలుస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో NAC డైరెక్టర్లు శ్రీనివాస్, రాము, లక్ష్మి నర్సింహులు,పద్మ, తేజ, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## విషం వెదజల్లే ఫార్మా కంపెనీలను వ్యతిరేకించాల్సిందే

- అడ్వకేట్లు, శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తలు
- ప్రపంచంలో కాలుష్యం లేని ఫార్మా కంపెనీలేవి లేవు
- ఫార్మా భూ బాధిత రైతులతో అవగాహన సమావేశం
- ఫార్మాసిటీతో ముప్పు వాటిల్లే పరిస్థితులపై అవగాహన
- ఫార్మా కంపెనీలతో భూగర్భ జలాల్లో విషం విస్తరిస్తోంది



**యాచారం, జనవరి 18 (ప్రజాజ్యోతి):**

ఫార్మాసిటీ ఏర్పాటులో భూములు కోల్పోతున్న భూ బాధిత రైతులతో శనివారం లాయర్లు, శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తలు రైతులతో కలసి ఫార్మాసిటీ ఏర్పాటుతో ముప్పు వాటిల్లే పరిస్థితులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులు చట్టం ప్రకారం భూములపై గల హక్కులను భూములు కోల్పోతున్న రైతులు ఏ విధమైన న్యాయపోరాటం చేయాలో రైతులకు అవగాహన కల్పించారు. హైకోర్టు సీనియర్ అడ్వకేట్ సాజిద్ , అడ్వకేట్ జీబీ ఇస్మాయిల్, విశ్రాంత రసాయన శాస్త్రవేత్త ఐఐసిటి హైదరాబాద్ పూర్వ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కే బాబు టిపి జేఏసీ జాయింట్ కన్వీనర్ కన్నెగంటి రవి, ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక తెలంగాణ కన్వీనర్ మీరా సంఘమిత్ర ఇతరులు మాట్లాడారు. ఫార్మాసిటీ ఏర్పాటుతో రైతుల జీవనోపాధి ఇక్కడ ఉండే ప్రకృతి కాలుష్య కాసారాలతో ప్రశ్నార్థకమవుతుందన్నారు. ఫార్మాసిటీ ఏర్పాటుతో ఇక్కడి ప్రాంత భూములకి, పర్యావరణానికి కాలుష్యం వాటిల్లదని మొదటి నుంచి చెబుతున్నా ప్రపంచంలో అసలు కాలుష్యం లేని ఫార్మా కంపెనీలేవి లేవని అన్నారు. ఫార్మాసిటీని కాలుష్య రహితంగా చేస్తామని ప్రభుత్వం గాలి మాటలు చెబుతుందని ఇది ఆచరణలో మాత్రం సాధ్యం కాదన్నారు. కంపెనీలు అడ్డగోలుగా బోరు బావుల్ని తవ్వి అందులోకి కాలుష్య వ్యర్థాలను మళ్లించడం వల్ల చుట్టూ ఉన్న భూములు, పర్యావరణం ఇతర పరిసరాలు కాలుష్యానికి లోనై ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉందన్నారు. వీటన్నిటి పరిణామాలను ఇక్కడి ప్రాంత ప్రజలు రైతులు ఎదుర్కోవడానికి సిద్ధంగా లేరనిఫార్మాసిటీ ఏర్పాటును వ్యతిరేకించాల్సిన అవసరం అత్యంత ఆవశ్యకమని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు రాజశేఖర్ రెడ్డి, దూస రమేష్, వెంకట్ రెడ్డి, ప్రముఖ పర్యావరణ వేత్త కవుల సరస్వతి, ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు గణేష్, సందీప్, మహిపాల్ రెడ్డి, పాండురంగాచారి, కుందారపు నారాయణ, నేనావత్ శ్రీకాంత్, సామ నిరంజన్, దార చెన్నయ్య, నాలుగు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ను కలిసిన 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు

**కుత్బుల్లాపూర్ జనవరి 18(ప్రజా జ్యోతి )**



నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి నిజాంపేట్ లోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు - కాలనీ వాసులు కలిసి వీధి దీపాలు, విద్యుత్ స్తంభాలు, రోడ్లు, డ్రైనేజీలు, సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణ, రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, పూర్ణ,ఉపేందర్, జితేందర్, ఓం ప్రకాష్, మధు, పవన్, మాధవ్ రెడ్డి, మల్లేష్, నర్సింహా,తిరుపతి, బేతపూడి రాజు, దత్తు, అంజి, నర్సింహా, ప్రదీప్, మహేందర్ యాదవ్, రామ్, పాండు, కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.